1St Happy Work Anniversary. Year

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 238 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 27 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు
VOLUME : 02 ISSUE : 238 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 27 July 2025 PAGES : 8 PRICE : 3/-

# అత్యంత విశ్వసనీయ నేతగా మోదీ..



## మార్నింగ్ కన్సల్ట్‌లో అత్యధిక రేటింగ్

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 26)**

ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని నరేంద్ర మోదీనిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ నిర్వహించిన గ్లోబల్ లీడర్ సర్వేలో ఇది వెల్లడైంది. ఈవిషయాన్ని తెలుపుతూ భాజపా నేత అమిత్ మాలవీయ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. భారతీయులతో పాటు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నాయకుడిగా ప్రధాని మోదీ అగ్రస్థానంలో నిలిచారని మాలవీయ పేర్కొన్నారు. భారత్ సురక్షితమైన చేతుల్లోనే ఉందన్నారు.

ఈ ఏడాది జులై 4-10 మధ్య మార్నింగ్ కన్సల్ట్ ఈ సర్వే నిర్వహించింది. అందులో ప్రపంచంలో అత్యంత విశ్వసనీయత కలిగిన నాయకుడిగా 75శాతం మద్దతుతో మోదీ మొదటిస్థానంలో నిలిచారు. 57శాతంతో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యుంగ్ రెండో స్థానంలో ఉన్నారు. అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలి, కెనడా ప్రధాని మార్క్‌కార్నీ తదితరులు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇక, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44శాతంతో ఎనిమిదో స్థానంలో నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ కలిగిన నేతగా మోదీ పలుమార్లు తొలిస్థానంలో నిలిచారు. 2021 సెప్టెంబరులో -మిగతా 2లో

# అశోక్ గజపతిరాజు గారికి శుభాకాంక్షలు

### గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు నేడు ప్రమాణ స్వీకారం
### హాజరైన ఏపీ మంత్రి నారా లోకేశ్

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 26)**

సీనియర్ రాజకీయవేత్త, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు ఇవాళ గోవా గవర్నర్ గా పదవీ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల శాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా హాజరయ్యారు. దీనిపై లోకేశ్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. "నేడు గోవా గవర్నర్ గా పూసపాటి అశోక్ గజపతిరాజు గారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యాను. అశోక్ గజపతిరాజు గారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపాను. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గోవా సీఎం ప్రమోద్ సావంత్ గారిని కూడా మర్యాదపూర్వకంగా కలిశాను" అంటూ లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.




# ఏపీలో రక్షణరంగ పరిశ్రమలు ఏర్పాటు చేయండి

### రక్షణ మంత్రికి తెదేపా ఎంపీల బృందం వినతి

కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు వినతిపత్రం అందిస్తున్న తెదేపా ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, దగ్గుమళ్ల ప్రసాదరావు, మాగుంట శ్రీనివాసులురెడ్డి



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 26)**

ఏపీలో విస్తృతంగా అందుబాటులో ఉన్న భూముల్లో రక్షణరంగ పరిశ్రమలు ఏర్పాటుచేయాలని తెదేపా ఎంపీల బృందం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరింది. తెదేపా పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు నేతృత్వంలో ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, దగ్గుమళ్ల ప్రసాద్‌లు శుక్రవారం ఇక్కడ రాజ్‌నాథ్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు మే 19వ తేదీన కేంద్రానికి దీనిపై లేఖరాసినట్లు ఆయనకు గుర్తుచేశారు. జగ్గయ్యపేట-దొనకొండల మధ్య అందుబాటులో ఉన్న 6వేల ఎకరాల్లో మిస్సైల్, -మిగతా 2లో

# అగ్నికి ఆజ్యం పోయొద్దు.. చైనాకు అమెరికా వార్నింగ్

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 26)**

ఐక్యరాజ్య సమితి వేదికగా అమెరికా, చైనాల మధ్య మాటల యుద్ధం నడిచింది. ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న దాడులకు ఉపయోగపడే వస్తువులను ఎగుమతులు చేయడం ఆపేయాలంటూ బీజింగ్‌ను అమెరికా హెచ్చరించింది. దీనికి బీజింగ్ గట్టిగా కౌంటర్ ఇచ్చింది. శుక్రవారం ఐరాసలో భద్రతామండలి సమావేశం జరిగింది. ఈక్రమంలో అమెరికా తాత్కాలిక రాయబారి డోరతీ షియా మాట్లాడుతూ.. ఉక్రెయిన్ కు వ్యతిరేకంగా ఉపయోగించే డ్రోన్‌లు, క్షిపణులలో ఉపయోగించే భాగాలతో సహా రష్యా సైనిక సామర్థ్యాలకు దోహదపడే ఎగుమతులు నిలిపివేయాలని పేర్కొన్నారు. ఈసందర్భంగా చైనా పేరును ప్రత్యేకంగా ప్రస్తావించారు. దీని కారణంగా డ్రోన్, క్షిపణి దాడులు మరింత తీవ్రతరమయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు. సంఘర్షణను -మిగతా 2లో



# భారత సైన్యంలో కొత్త శక్తి.. 'రుద్ర'

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 26)**

శత్రుమూకల ఆట కట్టించేలా భారత సైన్యంలో ఓ శక్తిమంతమైన దళం ఏర్పాటైంది. భవిష్యత్తు ముప్పును ఎదుర్కొనేలా 'ఆల్‌ఆర్మ్స్ బ్రిగేడ్'ను ఏర్పాటుచేసినట్లు సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. దీనికి 'రుద్ర' అని పేరు పెట్టినట్లు తెలిపారు. శనివారం 'కార్గిల్ విజయ్ దివస్' సందర్భంగా ఆయన అమరవీరులకు నివాళులర్పించారు.

భారత సైన్యం ప్రస్తుత సవాళ్లను విజయవంతంగా ఎదుర్కోవడంతో పాటు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉండేలా ఈ యూనిట్‌ను ఏర్పాటుచేసినట్లు జనరల్ ద్వివేది వెల్లడించారు. పదాతిదళం, యాంత్రిక పదాతిదళం, సాయుధ యూనిట్లు ఫిరంగిదళం, ప్రత్యేక దళాలు, మానవరహిత వైమానిక వ్యవస్థలు వంటి వ్యవస్థలతో కూడిన దళం ఇది అని వెల్లడించారు. సరిహద్దులోని శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేందుకు "భైరవ్" అనే లైట్ కమాండో బెటాలియన్ యూనిట్లను కూడా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కాగా.. ఇప్పటికే రెండు పదాతిదళ బ్రిగేడ్‌లు రుద్రలో భాగమైనట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ఆయన మాట్లాడారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దేశం -మిగతా 2లో



# పదవీ విరమణ తరవాత విరామమే

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 26)**



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా పదవీ విరమణ చేసిన తరవాత తాను మరే ఇతర పదవినీ స్వీకరించేది లేదని జస్టిస్ బి.ఆర్.గవాయ్ స్పష్టంచేశారు. శుక్రవారం మహారాష్ట్రలోని తన స్వగ్రామం దారాపుర్‌లో సీజేఐ పర్యటించారు. తన తండ్రి, కేరళ, బిహార్ మాజీ గవర్నర్ ఆర్.ఎస్.గవాయ్ స్మారక చిహ్నం వద్ద ఇతర కుటుంబ సభ్యులతో కలసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో జస్టిస్ గవాయ్ మాట్లాడారు. నవంబరులో పదవీ విరమణ అనంతరం దారాపుర్, అమరావతి, -మిగతా 2లో

# కూటమి ప్రభుత్వం వచ్చాకే కొత్త రోడ్ల నిర్మాణం జరుగుతోంది: మంత్రి సవిత

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 26)**

పల్నాడు జిల్లా వినుకొండలో మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పర్యటించారు. రూ.10.15 కోట్లతో అభివృద్ధి చేసిన నరగాయపాలెం-వెంకుపాలెం, తిమ్మాయపాలెం-దొండపాడు రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. వైకాపా హయాంలో రోడ్లు వేసింది శూన్యమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే రోడ్ల మరమ్మతులు, కొత్త రోడ్ల నిర్మాణం జరుగుతోందని వివరించారు. కూటమి ఏడాది పాలనలో బాగుపడ్డ రోడ్ల పరిస్థితే ఇందుకు నిదర్శనమని జీవీ ఆంజనేయులు అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే రూ.861 కోట్లతో 20 వేల కి.మీపైగా రోడ్లకు మరమ్మతులు చేశామని పేర్కొన్నారు. కొత్త రోడ్ల నిర్మాణానికి రూ.వెయ్యి కోట్లు మంజూరు చేసినందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు చెప్పారు.



# ఆ రోజు జనసేన నుంచి అందుకే బయటికొచ్చాను

### గతంలో జనసేన పార్టీలో చేరిన లక్ష్మీనారాయణ
### పవన్ వైఖరితో నచ్చక బయటికి!
### పవన్ మళ్లీ సినిమాల్లోకి వెళ్లడం తనకు నచ్చలేదని వెల్లడి

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 26)**

సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధినేత వీవీ లక్ష్మీ నారాయణ ఓ పాడ్ కాస్ట్ లో ఆసక్తికర అంశాలు వెల్లడించారు. గతంలో ఉద్యోగ విరమణ చేసిన తర్వాత రాజకీయాల్లోకి ప్రవేశించాలన్న ఉద్దేశంతో జనసేన పార్టీలో చేరారు. 2019 ఎన్నికల్లో విశాఖ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత జనసేన నుంచి బయటికి వచ్చి పవన్ కల్యాణ్ పై తీవ్ర విమర్శలు చేశారు. తాజాగా పాడ్ కాస్ట్ లో ఆనాటి పరిణామాలను పంచుకున్నారు. "నేను సినిమా రంగాన్ని వదిలేసి వచ్చాను... మీరు ఉద్యోగం వదిలేసి వచ్చారు... మనం కలిసి పనిచేద్దాం... పూర్తి సమయం రాజకీయాలకే కేటాయిద్దాం అని పవన్ కల్యాణ్ అనేవారు. -మిగతా 2లో



# చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 26)**

రాష్ట్రంలో జరుగుతున్న సుపరిపాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. వైకాపా హయాంలో ప్రజలు బాగా విసిగిపోయారని, ఏదైనా సమస్య చెప్పుకోవాలంటే భయపడే పరిస్థితి ఉండేదని తెలిపారు. మరోసారి వైకాపాకు అధికారం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా లేరని చెప్పారు. పెనమలూరు నియోజకవర్గంలోని కంకిపాడులో శనివారం ఆయన పర్యటించారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల స్పందన ఎలా ఉందని ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడారు.

సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమించి, నిధులు సమకూర్చి రాష్ట్రాన్ని -మిగతా 2లో



# స్మశాన వాటికను పరిశీలించిన కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 26)

కనకగిరి స్వర్గధామం (హిందూ స్మశాన వాటిక)ను మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి స్మశాన వాటికి పరిశీలించి, జరిగిన అభివృద్ధి గురించి, జరగవలసిన అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ నుంచి అన్ని విధాల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. వారికి కమిటీ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నిర్మాణాన్ని చక్కగా చేపట్టినందుకు ఆయన కమిటీ వారిని అభినందించారు. కమిటీ చైర్మన్ దేవకి సుబ్రహ్మణ్యం, కార్యదర్శి శిరుప గోవర్ధన్‌రెడ్డి, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి స్మశాన వాటికకు అవసరమైన అభివృద్ధి పనులను కమిషనర్ వారి దృష్టికి తీసుకెళ్లారు. మానవత కోశాధికారి రమణారెడ్డి దాతృత్వంతో కట్టించిన వసతి గృహాన్ని చూపించడం జరిగింది. మానవతా బాధ్యులు సోమిశెట్టి శ్రీనివాసులు, చైర్మన్ వాగిచెర్ల వెంకటేశ్వర్లు, తానిగుండాల శ్రీనివాసరెడ్డి, బొగరపు శ్రీనివాస్, శేఖర్, మాంటిసోరి పిచ్చిరెడ్డి, కోమటిగుంట్ల బాబురావు, జగన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ స్మశాన వాటిక విషయాల తోటి అందరం సమిష్టిగా పర్యావరణంలో భాగంగా ప్లాస్టిక్ కవర్ల నిషేధం మీద కలిసి పని చేద్దాం అన్నారు. త్వరలో స్వర్గధామం అన్ని వసతులతో ప్రారంభించడం జరుగుతుందని, ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించవలసినదిగా కమిటీ వారు విజ్ఞప్తి చేశారు.

# బిఆర్ ఆక్స్ ఫర్డ్ స్కూల్‌లో "రెడ్ డే" కార్యక్రమం







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 26)

కందుకూరు పట్టణం లోని స్థానిక పామూరు రోడ్ లోని బి.ఆర్ ఆక్స్ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్‌లో శనివారం "రెడ్ డే" ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. బాల బాలికలకు రంగుల యొక్క ప్రాధాన్యతను తెలియజేయడం కోసం ఎరుపుతో తయారు చేయబడిన వివిధ వస్తువులను ఆకర్షనీయంగా తయారుచేసి చూపించడం జరిగింది. విద్యార్థులు వివిధ రకాల ఎరుపు రంగు వస్తువులను తయారు చేసుకొని వచ్చి ప్రదర్శించారు. ఈ సందర్భంగా.. బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ.. ఎరుపు చరిత్ర పూర్వ కళలలో ఉపయోగించిన మొదటి రంగులలో ఒకటని ఎరుపు విజయానికి త్యాగానికి గుర్తని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కరరావు, బి నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# అత్యంత విశ్వసనీయ నేతగా మోదీ..

మార్నింగ్ కన్సల్ట్ నిర్వహించిన సర్వేలో ప్రధానికి 70శాతం మద్దతు లభించింది. 2022 ప్రారంభంలో 71 శాతంతో అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్నారు. ఆ తర్వాత ఏప్రిల్, సెప్టెంబర్, డిసెంబర్‌లలో నిర్వహించిన సర్వేల్లో 76శాతం మద్దతు దొరికింది. 2024 ఫిబ్రవరిలో 78శాతంతో మరోసారి అగ్రస్థానానికి చేరుకొన్నారు.

# ఏపీలో రక్షణరంగ పరిశ్రమలు ఏర్పాటు చేయండి

ఉత్పత్తులు, లేపాక్షి-మడకశిర మధ్య 10 వేల ఎకరాల్లో విమానాలు, రక్షణ ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, విశాఖపట్నం-అనకాపల్లి మధ్య 3 వేల ఎకరాల్లో నౌకాపరికరాలు, ఆయుధాల పరీక్ష కేంద్రాలు, కర్నూలు-ఓర్వకల్లు మధ్య 4 వేల ఎకరాల్లో డ్రోన్లు, రోబోటిక్స్, అధునాతన పరికరాల ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటుచేయాలని కోరారు. తిరుపతి ఐఐటీలో డీఆర్‌డీఓ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ నెలకొల్పాలని విజ్ఞప్తిచేశారు. అలాగే పాలసముద్రంలో రూ.2,400 కోట్లతో తలపెట్టిన బెల్ వ్యూహాత్మక సముదాయం, నెల్లూరులో 60వేల టన్నుల వార్షిక సామర్థ్యంతో అల్యూమినియం ఎల్లాయ్ ప్లాంట్ ఏర్పాటును ముందుకు తీసుకెళ్లాలని కోరారు. లేపాక్షి-మడకశిర మధ్య అడ్వాన్స్డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ) ఎంఆర్‌ఓ, అసెంబ్లీ ప్లాంట్, విశాఖపట్నంలో నేవల్ సెజ్ ఏర్పాటుచేయాలని విజ్ఞప్తిచేశారు. ఈ ప్రాజెక్టులన్నీ ఆత్మనిర్భర్ భారత్ విజన్‌కు అనుసంధానంగా ఉన్నందున వాటిని కార్యరూపంలో పెట్టేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలని కోరారు. దీనివల్ల ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధితోపాటు ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుందని రాజ్‌నాథ్‌సింగ్‌కు విజ్ఞప్తిచేశారు.

# అగ్నికి ఆజ్యం పోయొద్దు.. చైనాకు అమెరికా వార్నింగ్

అరికట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఇది బలహీనపరుస్తుందన్నారు. ఈసందర్భంగా శాంతి నెలకొల్పాలనే ఉద్దేశం చైనాకు నిజంగా ఉంటే మాస్కో దూకుడుకు ఆజ్యం పోయడం మానేయాలని హెచ్చరించారు. కాగా.. ఈ ఆరోపణలను చైనా తిప్పికొట్టింది. ఆ దేశ డిప్యూటీ రాయబారి గెంగ్ షువాంగ్ మాట్లాడుతూ.. 'ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని చైనా ప్రారంభించలేదు. సంఘర్షణలో భాగం కాలేదు. ప్రాణాంతక ఆయుధాలను ఎప్పుడూ అందించలేదు. డ్రోన్‌లతో సహా పలు వస్తువుల ఎగుమతులపై కఠిన వైఖరితోనే ఉన్నాం. కీవ్ సమస్యపై అమెరికా నిందలు వేయడం మాని.. శాంతిచర్చల్లో సరైన పాత్ర పోషించండి' అని కౌంటర్ ఇచ్చారు. దీనికి ముందు రాయిటర్స్ తన కథనంలో పశ్చిమదేశాల ఆంక్షలు పడకుండా చైనా రహస్యంగా రష్యాకు ఆయుధాలు తరలించిందని పేర్కొంది.

# భారత సైన్యంలో కొత్త శక్తి.. 'రుద్ర'

మొత్తాన్ని కలచివేసిందన్నారు. దీనికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదాన్ని సహించేది లేదనే గట్టి సందేశాన్ని పాకిస్థాన్‌కు ఇచ్చామన్నారు. దేశ ప్రజల విశ్వాసం, ప్రభుత్వం ఇచ్చిన స్వేచ్ఛ కారణంగా ఇది సాధ్యమైందన్నారు. మన ఐక్యత, సార్వభౌమత్వాన్ని సవాలు చేయడంతో పాటు ప్రజలకు హాని చేయాలని చూసేవారికి ఇది సరైన సమాధానం చెప్పిందన్నారు. పాక్‌లోని ఉగ్రమూకల సదుపాయాలను నేలమట్టం చేయడంతో పాటు ఆ దేశ దుందుడుకు చర్యలను కూడా అరికట్టామన్నారు. భారత్ నిర్ణయాత్మకమైన విజయం సాధించిందని వ్యాఖ్యానించారు.

# చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారు

అభివృద్ధివైపు తీసుకెళ్తున్నారన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ (నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్) నిధులను రహదారుల అభివృద్ధికి వినియోగించినట్లు పేర్కొన్నారు. సుమారు 90 శాతం రహదారులను పూర్తి చేసినట్లు వెల్లడించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి నాయకులు, కార్యకర్తలు ఇప్పటినుంచే సన్నద్ధం కావాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను విస్తృతస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు కొండ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆ రోజు జనసేన నుంచి అందుకే బయటికొచ్చాను

జీరో బడ్జెట్ పాలిటిక్స్ విధానంతో 2019 ఎన్నికలకు వెళ్లాం. అప్పుడు మాకు ఆరు శాతం ఓట్లు వచ్చాయి. కానీ ఆ తర్వాత ఆయన (పవన్ కల్యాణ్) మళ్లీ సినిమాలు చేయాలని నిర్ణయించారు. రాజకీయ పరిస్థితులు మార్చేందుకు అందరం కలిసి పనిచేద్దామని చెప్పి, ఇప్పుడిలా సినిమాల్లోకి వెళ్లిపోతే పార్టీ సిద్ధాంతాలు బలహీనపడతాయని భావించాను. అందుకే నేను జనసేన పార్టీ నుంచి బయటికి వచ్చేశాను" అని వివరించారు.

# పదవీ విరమణ తరవాత విరామమే

నాగ్‌పుర్‌లలో ఎక్కువ సమయం గడుపుతానని వెల్లడించారు. గ్రామానికి వచ్చే దారిలో తండ్రి పేరిట మహా ద్వార నిర్మాణానికి సీజేఐ శంకుస్థాపన చేశారు. అమరావతి జిల్లాలోని దర్యాపుర్‌లో కొత్తగా నిర్మించిన కోర్టు భవనాన్ని ప్రారంభించారు.

# ఫసల్ భీమా గడువును సెప్టెంబరు 30 దాకా పొడిగించాలి - పీవీ శేషయ్య

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 26)

ఫసల్ బీమా గడువును సెప్టెంబర్ 30 దాకా పొడిగించాలని ప్రభుత్వాన్ని సిపిఎం జిల్లా నాయకులు పివి శేషయ్య కోరారు. జులై 31 నాటికి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద రైతులు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ప్రభుత్వం గడువు విధించింది. కానీ ఆచరణలో ఇప్పటికీ తగిన వర్షపాతం లేనందున రైతులు పంట సాగుకు సిద్ధం కాలేదు. ఈ క్రమంలో కొన్ని ప్రశ్నలు ఉత్పన్నమైనాయి.ఈ క్రాప్ చేయకుండానే ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించడమేమిటి. వ్యవసాయ సాగుకు రైతులు సిద్ధం కాకుండానే రైతు సేవ కేంద్రాల నుండి షోయింగ్ సర్టిఫికెట్ తీసుకురావడం ఏమిటి. ఇప్పుడు ఇన్సూరెన్స్ అమౌంట్ కట్టినా, సాగుకు అనుకూల పరిస్థితులు లేనప్పుడు అసలు పంట సాగు ఉండదు కదా. అలాంటప్పుడు కట్టిన ప్రీమియం వృధా అవుతుంది కదా. గతంలో ప్రభుత్వమే ప్రీమియం చెల్లించేది. ఈ క్రాప్ చేయించుకున్న వారందరికీ పరిహారం అందేది. అలానే 2019 ముందు ఆ తర్వాత ప్రీమియం చెల్లించిన రైతులకు అందరికీ పరిహారం అందలేదు. ఇప్పుడు అందుతాదన్న గ్యారెంటీ ఏమిటి. కారణం విలేజి యూనిట్ గా కాకుండా,



మండలము, జిల్లా ను యూనిట్గా పంట నష్టానికి పరిగణలోకి తీసుకోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోయారు. కారణం ఒక మండలంలోనే వర్షపాతం సమంగా ఉండటం లేదు. పంట దిగుబడి సమానంగా రావడం లేదు. ఇక జిల్లా అంతా ఓకే యూనిట్ గా పరిగణ లోకి తీసుకుంటే, వాస్తవంగా వివిధ ప్రాంతాలలో జరిగిన నష్టాన్ని ఎలా అంచనా వేస్తారు. దీని వలన 10 శాతం రైతులు కూడా లబ్ధి పొందలేకపోయారు. ఇన్సూరెన్స్ కంపెనీలు ఇబ్బడి ముబ్బడి గా లాభాలు పోగు చేసుకున్నాయి. రైతును ఆదుకునేందుకు ఏర్పడిన ఫసల్ బీమా పథకం రైతులకు నష్టం చేకూర్చేదిగా, కంపెనీలకు లాభాలు చేకూర్చేదిగా ఉంటే ఎలా అని రైతాంగం ప్రశ్నిస్తున్నది. దీనికి పాలకులు సమాధానం చెప్పాలి. తక్షణం ప్రభుత్వమే ఫసల్ బీమా ప్రీమియం చెల్లించాలని, గడువును సెప్టెంబర్ 30 వరకు చివరి వరకు పొడిగించాలని సిపిఎం జిల్లా నాయకులు పివి శేషయ్య ప్రభుత్వాన్ని కోరారు.

# సిపిఐ నియోజకవర్గ కార్యదర్శిగా బి సురేష్ బాబు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 26)

కందుకూరు నియోజకవర్గ సిపిఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సహాయ కార్యదర్శిగా పి బాలకోటయ్య, కార్యవర్గ సభ్యులుగా కే మురళీకృష్ణ , వై ఆనందమోహన్, ఎన్ రామారావు, సిహెచ్ దుర్గాప్రసాద్, ఎం నరసయ్య, ఓలేటి కల్పన, డి ఆదినారాయణ, ఆహ్వానితులుగా మెండా శైలజలను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. నియోజకవర్గ కౌన్సిల్ సభ్యులుగా 25 మందిని ఎన్నుకున్నారని సురేష్ బాబు తెలిపారు. ఆగస్టు మూడు నాలుగు ఐదు తేదీల్లో నెల్లూరులో జరగనున్న జిల్లా మహాసభలకు కందుకూరు నియోజకవర్గం నుండి 11 మంది డెలిగేట్ లను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

# క్విస్‌లో ఘనంగా 26వ కార్గిల్ విజయ్ దివస్

# అమరవీరులను స్మరించుకున్న విద్యార్థులు, యాజమాన్యం

## కార్గిల్ పై ప్రత్యేక సెమినార్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 26)




భారత భూభాగాన్ని ఆక్రమించుకోవాలని కుట్ర పన్నిన పాకిస్థాన్‌కు ఇండియన్ ఆర్మీ పరాక్రమాన్ని రుచిచూపించిన రోజు 1999 జూన్ 26. ప్రతి ఏడాది ఈ రోజున కార్గిల్ విజయ్ దివస్ నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో కార్గిల్ విజయ్ దివాస్‌ని శనివారం ఘనంగా నిర్వహించారు. అమరవీరులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కార్గిల్ గురించి, దేశ సైన్యం గురించి ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. 34ఏ ఎన్ సీసీ బెటాలియన్ ఒంగోలుకు చెందిన సుబేదార్ మేజర్ పుష్పరాజ్ ప్రత్యేక సెమినార్ ఇచ్చారు. కార్గిల్ లో పోరాడిన తీరును ఆయన విద్యార్థులకు వివరించారు. యుద్ధం సమయంలో సైనికులు తిండి కూడా సరిగ్గా తినరని, దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడతారని అన్నారు. పాకిస్తాన్ కి చెందిన దాదాపు 93000 మందిపై చిలుకు సైనికులను భారత సైన్యం మట్టుబెట్టిందని చెప్పారు. కార్గిల్ లో పాల్గొని ప్రస్తుతం క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో విజిలెన్స్ ఆఫీసర్ గా చేస్తున్న హర్షవర్ధన్ కూడా అనుభవాలను పంచుకున్నారు. కార్గిల్ యుద్ధ సమయంలో ఉన్న టెక్నాలజీ, పవర్ ఫుల్ గవర్నమెంట్ వల్లే కార్గిల్ లో గొప్ప విజయం సాధించినట్లు గుర్తు చేసుకున్నారు. అనంతరం మాట్లాడిన ఆర్మీ మాజీ కెప్టెన్ రమణయ్య యుద్ధ భూమిలో సైనికులు వీరోచితంగా పోరాడతారని అన్నారు. ఎన్ని ఇబ్బందుల ఎదురైనా పవర్ ఫుల్ గా ఎదుర్కొంటారని చెప్పారు. విద్యార్థులంతా సైనికులను స్ఫూర్తిగా తీసుకుని ఎన్ని ఇబ్బందులు కలిగినా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. కార్గిల్ సమయంలో తన అనుభవాలను పంచుకున్నారు. యూనిఫాం వేసుకుంటే కష్టాలు అన్ని మర్చిపోతామని, కేవలం కళ్లెదుట భారతదేశ భద్రత మాత్రమే కనిపిస్తుందని అన్నారు. కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రిదేవి అమరవీరులకు నివాళులర్పించారు. సెమినార్ అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. కార్గిల్ లో వీరమరణం పొందిన సైనికులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్, ఎన్ సీసీ వాలంటీర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్య మెహర్, ఎన్ ఎస్ ఎస్, ఎన్ సీసీ హెడ్ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పేదరికం లేని సమాజాన్ని రూపొందిచడమే పీ4 లక్ష్యం

## జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 26)

పేదరికం లేని సమాజాన్ని రూపొందించటమే లక్ష్యంగా పీ 4 కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా ప్రవేశపెట్టారని రాష్ట్ర దేవాదాయశాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. ముఖ్యమంత్రి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పై శనివారం మార్కాపురంలోని సౌజన్య ఫంక్షన్ హాలులో జిల్లా అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, పలువురు ఎమ్మెల్యేలు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - 2047 కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విజన్ యాక్షన్ ప్లాన్ లో పది సూత్రాలు ఉన్నాయన్నారు. వీటిలో పేదరిక నిర్మూలన కూడా ఒకటి అని చెప్పారు. పీ 4 ద్వారా పేదరికం లేని సమాజం ఆవిష్కృతం కావాలన్నది ముఖ్యమంత్రి లక్ష్యమని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా సమాజంలో అభివృద్ధిపరంగా పై స్థాయిలో ఉన్న 10 శాతం ప్రజలు, కిందిస్థాయిలో పేదరికంతో బాధపడుతున్న 20% కుటుంబాలకు పలు రకాలుగా చేయూతనిచ్చి పేదరికాన్ని ఆయా కుటుంబాలు అధిగమించేలా చూడడమే ఈ పథకం ఉద్దేశమని తెలిపారు. ఈ దిశగా చేయూత అవసరమైన కుటుంబాలు ప్రకాశం జిల్లాలో 74 వేలకు పైగా ఉన్నట్లు గుర్తించామన్నారు. వీటిని 'బంగారు కుటుంబాలు'గా పేర్కొంటున్నట్లు చెప్పారు. ఆయా కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలిచే వారిని ' మార్గదర్శకులు ' అని పేర్కొంటున్నట్లు తెలిపారు. మార్గదర్శకులు ఆర్థిక సహాయమే చేయాలన్నది ఈ పథకం ఉద్దేశం కాదని, బంగారు కుటుంబాలు పేదరికాన్ని అధిగమించేలా వివిధ రకాలుగా 'మార్గదర్శకం' చేయాల్సి ఉంటుందన్నారు. ఆయా అవసరాలను, కుటుంబాల ను సచివాలయ సిబ్బంది ద్వారా ఇప్పటికే గుర్తించామన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన వెబ్ సైట్ లో ఈ వివరాలను పొందుపరిచినట్లు చెప్పారు. ప్రభుత్వము అందిస్తున్న సంక్షేమ పథకాలకు అదనంగా ఇతర సహాయం ఏమైనా బంగారు కుటుంబాలకు అవసరమని గుర్తిస్తే, ఆ దిశగా సహాయం చేసేందుకు ' మార్గదర్శకులు ' ముందుకు వచ్చేలా చూడాలని మంత్రి కోరారు. పేద కుటుంబాల్లోని పిల్లలను చదివించడం, ఆయా కుటుంబాలకు అవసరమైన జీవనోపాధి కల్పనకు శక్తి మేరకు కృషి చేయటం, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నావారికి వైద్యం కోసం చేయూతనివ్వటం, అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వం నుంచి లభించాల్సిన సంక్షేమ పథకాల ప్రయోజనం ఆయా కుటుంబాలకు దక్కనప్పుడు ఈ విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకెళ్లి లబ్ది కలిగేలా చూడటం వంటి సహాయం చేయవచ్చని చెప్పారు. బంగారు కుటుంబాలకు ఉన్న ఆర్థికేతర అవసరాలను తీర్చుకోవటముపై అవగాహన కల్పించవచ్చన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలు, ఆశయ సాధనకు అనుగుణంగా సహాయం చేసే శక్తి ఉన్న వారందరూ తమ వంతు బాధ్యత తీసుకునేలా చూడాలని పిలుపునిచ్చారు. మంత్రి స్వామి మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబం సాధికారత సాధించేలా అవసరమైన మార్గదర్శకులను గుర్తించాలని ఉద్యోగులకు చెప్పారు. 2047 నాటికి రాష్ట్రంలో పేదరికం ఉండకూడదు అన్నది ముఖ్యమంత్రి ఆలోచనగా తెలిపారు. ముఖ్యమంత్రి ఆలోచన విధానం, ఆశయ స్పూర్తితో ఉద్యోగులు పనిచేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మెరుగైన సమాజం కోసం ముఖ్యమంత్రి వినూత్న ఆలోచనలతో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. పి 4 పథకంలో మార్గదర్శకులను ప్రోత్సహించాలని సూచించారు. నిబంధన మేరకు సిఎస్ఆర్ ఫండ్స్ నుంచి కూడా మార్గదర్శకులు (తరువాయి 4లో...)

# కార్గిల్ విజయం భారత సైనిక శౌర్యానికి నిదర్శనం

### 1999లో కార్గిల్ యుద్ధంలో దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన వీర జవాన్లకు వందనాలు

### దేశభద్రత కోసం అత్యున్నత త్యాగం చేసిన అమరవీరులు మనందరికి గర్వకారణం

### కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

(షణ్ముఖ వెలుగు, మార్కాపరం ఇన్‌ఛార్జి, జులై 26)

మార్కాపురం పట్టణంలో శనివారం కార్గిల్ విజయ్ దివస్ దినోత్సవం సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ భారత సరిహద్దుల వద్ద వాస్తవాధీన రేఖను దాటి మన దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్తాన్ సైన్యాన్ని సుమారు 80 రోజుల వీరోచిత పోరాటంతో తరిమికొట్టి, 1999 జులై 26న 'ఆపరేషన్ విజయ్'ను విజయవంతంగా పూర్తిచేసిన సైన్యానికి కార్గిల్ విజయ దినోత్సవ వందనాలు! అని అత్యంత క్లిష్టమైన వాతావరణ పరిస్థితుల్లో పర్వత శిఖరాలను పునఃప్రాపించడంలో భారత సైన్యం చూపిన ధైర్యం, వ్యూహం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. ఆపరేషన్ విజయ్ విజయవంతం కావడంలో ఉన్నత స్థాయి నాయకత్వం, సమిష్టి శక్తి, సైనికుల త్యాగం (తరువాయి 4లో...)



# విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ

### రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 26)

సంక్షేమ వసతి గృహాలలో చదువుచున్న విద్యార్థుల సంక్షేమం, వసతుల కల్పన, ఆరోగ్యం, చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శనివారం ఉదయం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఒంగోలులోని జిజిహెచ్ ను సందర్శించి శుక్రవారం రాత్రి సింగరాయకొండ బాలుర వసతి గృహంలో ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతున్న 8వ తరగతి విద్యార్థి ఎస్. ఆంజనేయులు ను మరియు ఈ నెల 21 న గిద్దలూరు కళాశాల బాలుర వసతి గృహంలో పాము కాటుకు గురై చికిత్స పొందుతున్న మొదటి సంవత్సరం ఇంటర్ విద్యార్థి శివకుమార్ ను పరామర్శించారు. వీరి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదమేమీ లేదని వైద్యులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ సింగరాయకొండ వసతిగృహంలో గాయపడి చికిత్స పొందుతున్న విద్యార్థి ఆంజనేయులును అలాగే ఈ నెల 21 న పాము కాటుకు గురై చికిత్స పొందుతున్న గిద్దలూరు కళాశాల బాలుర వసతి గృహం విద్యార్థి శివ కుమార్‌ను పరామర్శించడం జరిగిందని, వీరి ఆరోగ్య పరిస్థితి బాగుందని ఏమీ ఆందోళన (తరువాయి 4లో...)

# చంద్రబాబు లాంటి విజనరీ ఉన్న నేత రాష్ట్రాభివృద్ధికి ఎంతైనా అవసరం

### రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జులై 26)

చంద్రబాబునాయుడు లాంటి విజనరీ ఉన్న నేత రాష్ట్రాభివృద్ధికి ఎంతైనా అవసరమని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం మార్కాపురం నియోజకవర్గం కొనకనమిట్ల మండలంలో చినమనగుండం

# వచ్చే రెండేళ్లలో వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తాం

### సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారు

### గిరిజన గూడేల్లోనూ విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం

### తెలుగువారి ఆత్మ గౌరవాన్ని కాపాడిన అన్న ఎన్టీఆర్

### పెద్దదోర్నాలలో ఘనంగా ఎన్టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 26)

వచ్చే రెండేళ్లలో వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి పశ్చిమ ప్రాంతానికి సాగునీరు, తాగునీరు అందిస్తామని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి అన్నారు. శనివారం పెద్దదోర్నాల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ కాంస్య విగ్రహం ఆవిష్కరించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆనం రామ నారాయణరెడ్డి మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే గత వైసీపీ ప్రభుత్వం పూరైనట్లు గొప్పలు చెప్పి జాతీకి అంకితం చేసిందని ఆరోపించారు. ఈ ప్రాంత రైతాంగానికి మోసం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెలుగొండ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజీ ఇచ్చేందుకు సిద్దంగా ఉందన్నారు. వీటన్నింటిని పూర్తి చేసుకొని రెండేళ్లలో వెలుగొండ ప్రాజెక్టును తప్పకుండా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేయడానికి తమ ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఎన్నికల సమంయంలో మా అధినేత చంద్రబాబు నాయుడు మార్కాపురంను జిల్లా చేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీకి తాము కట్టుబడి ఉన్నామన్నారు. తప్పకుండా మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసి పశ్చిమ ప్రాంత అభివృద్ధికి కృషి (తరువాయి 5లో...)



# రానున్న ఎన్నికల్లో ఒక్క సీటుకే వైసీపీ పరిమితం

### జోస్యం చెప్పిన కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి




(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జులై 26)

గతంలో ప్రజలు ఇచ్చిన భారీ మద్దతును ధిక్కరించి అహంకారంతో పాలన సాగించిన జగన్మోహన్ రెడ్డి ఇక రానున్న ఎన్నికల్లో కేవలం ఒక్క సీటుకు పరిమితం కాబోతున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ జోస్యం చెప్పారు. శనివారం మండలంలోని చినమనగుండం గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ సుభాష్ 2019 ఎన్నికల్లో ప్రజలు జగన్‌కి 151 సీట్లు ఇచ్చారు. కానీ ఆయన ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోకుండా అహంకారంతో డార్క్ రూమ్ పాలన చేపట్టారు. మంత్రులు లేని విధంగా బటన్ నొక్కే పాలన, అసెంబ్లీలో బూతుల రాజకీయాలు, ప్రజలకు దూరమైన వ్యవహార శైలి కారణంగా ఈ సారి ప్రజలు కేవలం 2024 ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితం చేశారు. రాబోయే ఎన్నికల్లో అయితే ఆయన ఒక్క సీటుకే పరిమితం కాబోతున్నాడని తెలిపారు. చంద్రబాబుకు ప్రజా మద్దతు ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వంలో వెల్లివిరిస్తుందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతోందని పేర్కొన్నారు. "చంద్రబాబు విజన్ ఉన్న నేత అని, ప్రజల అవసరాలను బట్టి పాలన సాగించగలరన్నారు. ఇదే కారణంగా ప్రజలు తిరిగి ఆయన పై విశ్వాసం చూపుతున్నారుని అన్నారు. అమ్మఒడి - తల్లికి వందనం పథకాల తేడాలు స్పష్టంగా మంత్రి మంత్రి సుభాష్ తెలియజేశారు. జగన్ పాలనలో అమ్మఒడి పేరుతో బటన్ నొక్కిన రోజు డబ్బులు పంపించినట్లుగా చూపించి, ఆ తర్వాత లబ్ధిదారులకు డబ్బులు జమ కాకపోయినా పట్టించుకోలేదని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంటిలోని అర్హులైన ప్రతి పిల్లవాడికి డబ్బులు జమ అవుతున్నాయని చెప్పారు. ఏవైనా సమస్యలు ఉంటే రెండు సార్లు గ్రీవెన్స్ నిర్వహించి పత్రాలు సమర్పిస్తే నగదు ఖాతాల్లోకి చేరేలా చేస్తున్నారన్నారు. జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని వ్యాఖ్యానించారు. డాపులు, బెదిరింపులు రాజకీయాల్లో అవసరం లేదన్నారు. ప్రజల నాడిని అర్థం చేసుకుని పాలన సాగించగల నాయకులే ప్రజల మన్ననలను పొందగలరన్నారు. వైసీపీ ప్రభుత్వం సంక్షేమం పట్ల నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, (తరువాయి 4లో...)

# పేదరికం లేని సమాజాన్ని రూపొందిచడమే పీ4 లక్ష్యం












ముందుకు వచ్చేలా చూడాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 74,911 బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు. ఇప్పటివరకు 5434 మార్గదర్శకులు ముందుకు వచ్చి 31,367 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు చెప్పారు. ఆగస్టు 15వ తేదీ నాటికి అన్ని కుటుంబాలను దత్తత తీసుకునేలా మార్గదర్శకులను గుర్తించడంపై దృష్టి పెట్టామన్నారు. ఈ దిశగా ఇప్పటికే పరిశ్రమలు, ప్రైవేటు ఆసుపత్రులు, ప్రైవేటు విద్యాసంస్థలు, కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పి4 పథకం యొక్క లక్ష్యాలను, ఉద్దేశాన్ని స్వయంగా తాను వివరించానన్నారు.

ఒంగోలు, సంతనూతలపాడు, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, బి ఎన్ విజయ్ కుమార్, ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, దర్శి, ఎర్రగొండపాలెం నియోజకవర్గాల టిడిపి ఇన్చార్జిలు గూడూరి ఎరిక్షన్ బాబు, గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ పీ4 కార్యక్రమాన్ని విజయవంతం చేసి, పేదరికం లేని సమాజ ఆవిష్కరణ కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. మానవసేవే మాధవ సేవగా భావించి ప్రజాప్రతినిధులుగా తాము కూడా ఆదర్శవంతమైన 'మార్గదర్శకులు'గా నిలుస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, అన్ని నియోజకవర్గాల పీ4 స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# కార్గిల్ విజయం భారత సైనిక సౌర్యానికి నిదర్శనం






ప్రధాన పాత్ర పోషించాయి. ప్రతీ భారతీయుడి బాధ్యత అమరుల త్యాగాలను వృథా కాకుండా చూసుకోవడం మన బాధ్యత. శాంతి, సమగ్రత కోసం మిలటరీ, సివిలియన్ సమన్వయంతో దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరికి పాత్ర ఉంది. యువతకు ఒకటే చెప్పదలుచుకున్న దేశం కోసం ప్రాణాలు పెట్టిన సైనికుల బాటలో నడిచే విధంగా యువతను ప్రేరేపించాలి. దేశభక్తిని పెంపొందించుకునే విధంగా విద్యా సంస్థల్లో దేశరక్షకుల ఘనతను తెలియజేయాలి. అమరుల కుటుంబాలకు మా హృదయపూర్వక సానుభూతి, కృతజ్ఞతలు. వారి త్యాగం వలన మనం నేటి స్వేచ్ఛా వాతావరణంలోజీవిస్తున్నాం. వారసత్వంగా వీరత్వాన్ని కొనసాగేలా అమర వీరులకు జ్ఞాపకాల రూపంలో స్మారకులు, పార్కులు, స్కాలర్షిప్లు ఏర్పాటు చేయడం ద్వారా వారి సేవలను చిరస్థాయిగా గుర్తుంచుకోవాలి. సేనల బలోపేతానికి ప్రభుత్వ కృషి చేస్తుందని ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో ఎన్డియే కూటమి ప్రభుత్వం భారత సైన్యానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సరైన వనరులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. భద్రతా రంగంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా 'ఆత్మనిర్భర్ భారత్' ముందుకు తీసుకుపోతున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ



చెందాల్సిన అవసరం లేదన్నారు. వీరికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ రెండు సంఘటనలు జరిగిన వెంటనే సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తక్షణం స్పందించి వీరికి మెరుగైన వైద్య సేవలు అందేలా జీజీహెచ్ లో చేర్పించడం జరిగిందన్నారు. సంక్షేమ వసతి గృహాలలో చదువుచున్న విద్యార్థుల సంక్షేమం, వసతుల కల్పన, ఆరోగ్యం, చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. మంత్రి వెంట ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, జీజీహెచ్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో ఒక్క సీటుకే వైసీపీ పరిమితం

ఇండ్ల స్థలాలు, పక్కా గృహాలు, ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నట్లు మంత్రి వివరించారు. వైసీపీ పాలనలో ఒక కొత్త పింఛను అయినా ఇచ్చారా అని ప్రజలను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, కొనకనమిట్ల మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, నాయకులు కుందూరి కాశిరెడ్డి, వరికూటి రామిరెడ్డి, ముప్వ కాటం రాజు, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, కనకం నరసింహారావు, కందేర నాసరయ్య, కోణంకి సాల్మన్, పరిటాల సుబ్బయ్య, చప్పిడి రాజేష్, బాషాపతి, రోశయ్య, నాయకులు, పాల్గొన్నారు. అనంతరం ప్రజల నుండి సమస్యల పై అర్జీలు స్వీకరించి వాటిని తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# చంద్రబాబు లాంటి విజనరీ ఉన్న నేత రాష్ట్రాభివృద్ధికి ఎంతైనా అవసరం







గ్రామంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి లు "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటగా గ్రామంలోని స్థానిక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి మంత్రి, పార్లమెంట్ సభ్యులు, స్థానిక శాసనసభ్యులు కరపత్రాలు పంచి గడిచిన సంవత్సరం కాలంలో కూటమి ప్రభుత్వ హయాంలో చేసిన సంక్షేమ పథకాల గురించి సవివరంగా వివరించారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దొంగే దొంగ అన్నట్టుగా వైసిపి నాయకుల పరిస్థితి ఉందని తెలుగుదేశం ప్రభుత్వం మోసపు హామీలు ఇచ్చిందని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.3,000ల పెన్షన్‌ను ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.4 వేల రూపాయలకు పెంచామని, తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న వారి తల్లి అకౌంట్లో ప్రతి ఒక్క విద్యార్థికి రూ.13వేల చొప్పున జమ చేశామని గుర్తు చేశారు. దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. అన్నా క్యాంటీన్‌ల ద్వారా రూ.5 రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. రైతుభరోసా పథకం ద్వారా ఆగస్టు నెలలో ప్రతి రైతు ఎకౌంట్లో రూ.20,000 వేస్తున్నామన్నారు. డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు 16, 500 టీచర్ పోస్టులు భర్తి చేస్తున్నామన్నారు. ప్రయివేట్ కంపెనీల భాగస్వామ్యంతో దాదాపు 8 లక్షలు ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. వైసీపీ నాయకులు అహంభావంతో మాట్లాడిన మాటలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పి 11 స్వీట్లు పరిమితం చేశారని అయినా వారికి ఇప్పటికి బుద్ధి రాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, నాయకులు కుందూరి కాశిరెడ్డి, వరికూటి రామిరెడ్డి, ముప్వ కాటం రాజు, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, కనకం నరసింహారావు, కందేర నాసరయ్య, కోణంకి సాల్మన్, పరిటాల సుబ్బయ్య, చప్పిడి రాజేష్, బాషాపతి, రోశయ్య, నాయకులు, చినమనగుండం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో ఆన్-కాల్ డ్రైవర్ ఉద్యోగాలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 26)

ఏపిఎస్ ఆర్టీసి కనిగిరి డిపోలో ఆన్ కాల్ డ్రైవర్లు గా పనిచేయుటకు ఆసక్తి గల డ్రైవర్ల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల డ్రైవర్లు వారి యొక్క డ్రైవింగ్ లైసెన్స్, సంబంధించిన పత్రాలను పట్టుకొని కనిగిరి డిపోలో సంప్రదించగలరని కోరారు. పూర్తి వివరాలకు 9959225701, 7382890137 నంబర్లు సంప్రదించాలన్నారు.

# వచ్చే రెండేళ్లలో వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తాం











చేస్తామన్నారు. సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. తమ ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఒక్కోక్కటి అమలు చేస్తుందన్నారు. దానిలో భాగంగానే మహిళలకు గ్యాస్ సిలిండర్లు పంపిణీ, తల్లికి వందనం పథకాలను అమలు చేశామన్నారు. అదే విధంగా ఆగష్టు 15వ తేది నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సూపర్ సిక్స్ పథకాలన్నింటిని అమలు చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో లో ఓల్టేజీ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైనన్ని విద్యుత్ సబ్ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యర్రగొండపాలెం నియోజకవర్గంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. నల్లమల చెంచు గూడేల్లో విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాలుట్లలో విద్యుత్ సౌకర్యం కోసం టెండర్లను కూడా పిలిచామని, తొందర్లోనే పనులు ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గానికి అదనపు పింఛన్లు మంజూరు చేయించానని చెప్పారు. నియోజకవర్గంలో అన్ని రకాల అభివృద్ధి చేసేందుకు ఇంచార్జి ఎరిక్షన్‌బాబుకు సహకరిస్తున్నామన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని కాపాడాలని టిడిపిని స్థాపించి పట్వారి వ్యవస్థను రద్దు చేసి పేద ప్రజలకు సహాయం చేయాలని కిలో రూపాయి బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి పేదవాడి కడుపు నింపిన మహానుభావుడు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు. అలాంటి మహానీయుడు విగ్రహావిష్కరణలో పాల్గనడం చాలా ఆనందంగా ఉంది. ముఖ్యంగా ఇలాంటి మహాత్కార్యమైన సమావేశానికి నన్ను ఆహ్వానించిన యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి ఎరిక్షన్‌బాబుకు ధన్యవాదాలు అన్నారు. సంక్షేమ పథకాల అమలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ప్రభుత్వ ఏడాది పాలన పూర్తైన తర్వాత ఏ గ్రామం వెళ్లినా ప్రజలు అభినందిస్తున్నారని చెప్పారు. నాయకులకు బ్రహ్మారథం పడుతున్నారని తెలిపారు. రానున్న ప్రతి ఎన్నికల్లో ప్రజలంతా టిడిపికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి నియోజకవర్గ ఇంచార్జి ఎరిక్షన్‌బాబు అధ్యక్షత వహించగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు, సంతనూతలపాడు, గిద్దలూరు,



కనిగిరి, మార్కాపురం ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్‌రావు, బి ఎన్ విజయ్ కుమార్, ముత్తుమల అశోక్‌రెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, రాష్ట్ర మానిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య, ఏపి టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి, దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడారు. ముందుగా దోర్నాల ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద నుంచి టాప్‌లేని వాహనం పై ప్రజలకు అభివాదం చేస్తూ ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఆంధ్రుల ఆరాధ్యదైవం స్వీర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గన్నారు.





## బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించిన వైసీపీ కన్వీనర్ ఇనుకొల్లు సుబ్బారెడ్డి



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జులై 26)

మండలంలోని చిలంకూరు గ్రామంలో మండల వైసీపీ కన్వీనర్ ఇంకొల్లు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతులకు అన్నదాత సుఖీభవ వేస్తానంటూ రైతులనడ్డి విరిచారని ఎద్దేవా చేశారు. ఆడపడుచులకు 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 ఇస్తానని చెప్పి ఆ మాట నట్టేట ముంచేసాడు. ఉచిత గ్యాస్ అని చెప్పి ప్రజలకు కుచ్చు టోపి పెట్టారు ఆని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాకినేని సుధారాణి వెంకట్రావు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు కొండ్రు ఇజ్రాయేల్, సర్పంచ్ మేళం బ్రహ్మయ్య, కొండపి నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు బి నాగేశ్వరావు, నియోజకవర్గ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగం అధ్యక్షులు కృష్ణమూర్తి, మండల ఆర్టిఐ విభాగం అధ్యక్షులు బండి వెంకటరెడ్డి, మండల ప్రచార కమిటీ అధ్యక్షులు అత్తు లూరి తిరుపాలు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ్ రమణయ్య, మండల కల్చరల్ విభాగమ అధ్యక్షులు గడ్డం బాల ఆంజనేయులు, గ్రామ నాయకులు వీరల చిన్నప నాయుడు,కిష్టపాటి సుబ్బారెడ్డి, మాకినేని రమణయ్య,తానికొండ రమేషు, వీరెల్ల బాలచంద్రయ్య,వైస్ ప్రెసిడెంట్ వీరన్న బ్రహ్మయ్య, మాకినేని శ్రీనివాసరావు, రాయపాటి లక్ష్మీనారాయణ, మాకినేని లక్ష్మీనారాయణ, వైస్సార్సీపీ కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సెకీ ఒప్పందాన్ని రద్దుచేసి విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 26)

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ రంగ ప్రయివేటీకరణలో భాగంగా ఆదాని కంపెనీతో జరిగిన స్మార్ట్ మీటర్ల బిగింపు, సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని, ఇప్పటికే బిగించిన స్మార్ట్ మీటర్లు వెనక్కి తీసుకోవాలని కోరుతూ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈరోజు ఒంగోలు నగరంలోని గోపాల్ నగర్ తదితర ప్రాంతాల్లో ఇల్లు, వీధి తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా ప్రజల నెత్తిన లక్షల కోట్ల భారాన్ని మోపుతూ, ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం లేదన్నారు. ఆ కోవలోకి చెందినదే స్మార్ట్ మీటర్ల బిగింపును ఆదాని సంస్థ కు అప్పగించటం. ట్రూ అప్ చార్జీలు అదనపు సర్దుబాటు చార్జీల పేరిట ప్రజల పై 15,484 కోట్ల భారాన్ని ప్రజలపై మోపుతూ ,మరలా స్మార్ట్ మీటర్ల పేరిట ప్రజలకు షాక్ తగిలే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్న అన్నారు. కనుక స్మార్ట్ మీటర్ ల బిగింపును తక్షణ ఆపాలని, ట్రూ అప్ చార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై భారాలను రద్దు చేయాలని జులై 23 నుంచి 29 వరకు ఇంటింటి ప్రచారం,సంతకాల సేకరణ, జులై 30 నుంచి ఆగస్టు 4 వరకు సభలు,సమావేశాలు,ప్రదర్శనలు, ఆగస్టు 5న విద్యుత్ కార్యాలయాలు వద్ద ధర్నాలు జరుగుతాయని పై కార్యక్రమాలలో ప్రజలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు రాజశేఖర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, నగర కార్యదర్శి పి మహేష్, ఏఐఎఫ్టియు (న్యూ) సాయి, సుబ్బారావు, సిఐటియు నాయకులు తంబీ శీను, ఏఐటీయూసీ నాయకులు సలార్, ఐఎఫ్టియు నగర నాయకులు మోజేష్, వెంకట్రావు, సిఐటియు నాయకులు జి రమేష్, వీరాస్వామి, సిహెచ్ రాంబాబు, బివి రావు, బి భవన్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసమే శాశ్వత ఆధార్ కేంద్రం ఏర్పాటు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 26)

ప్రజల అవసరాలను పరిగణలోనికి తీసుకుని కనిగిరి పట్టణంలో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం కనిగిరి పట్టణంలోని 10వ సచివాలయంలో నూతన శాశ్వత ఆధార్ కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్,కమిషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు త్వరిత గతిన సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని దీన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆధార్ సెంటర్‌కు వెళ్లి ఫొటోలు దిగి కార్డులు తీసుకోవడం కష్టంగా ఉండడంతో మరో ఆధార్ సెంటర్ మంజూరు అయినది కనుక సచివాలయం ఉద్యోగులు ఆధార్ కేంద్రం కొరకు తెలియ జేసి ప్రతి ఒక్కరు ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకునేలే అవగాహన కల్పించాలని సిబ్బంది కి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు పులి శాంతి, మాణిక్యరావు, కౌన్సిలర్స్ దేవకి రాజేష్, పులి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనువాసులరెడ్డి, ఫిరోజ్, మనోజ్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రికి టేబుల్ అందించిన బడుగు చిన నరసింహ

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 26)



బడుగు చిన నరసింహ సతీమణి స్వర్గీయ బడుగు ఆదిశేషమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా శనివారం కందుకూరు ఏరియా హాస్పిటల్ లో రోగులు సేద తీరేందుకు ఇనుప బారు టేబుల్ బహూకరించారు.అనంతరం రోగులకు పండ్లు కుటుంబ సభ్యులు అందజేశారు.ఈ సందర్భంగా బడుగు చిన నరసింహ మాట్లాడుతూ గవర్నమెంట్ హాస్పిటల్ ఏమన్నా సహాయ సహకారాలు కావాలంటే మాకు తోచిన విధంగా సహాయం చేస్తామని హాస్పటల్ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్టాండ్‌లో కనీస మౌలిక వసతులు కల్పించాలి





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 26)

ఆర్టీసీ బస్టాండ్ లో కనీస మౌలిక వసతులు కల్పించాలని బీజేపీ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గంజి మనోజ్ రెడ్డి డిపో మేనేజర్ సయానా బేగం కు సూచించారు. శనివారం కనిగిరి ఆర్టీసీ డిపో ను బిజెపి నాయకులు సందర్శించి డిపోని పరిశీలించారు. అనంతరం డిపో మేనేజర్ తో సమావేశమయ్యారు. బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం మంచినీటి వసతి కల్పించాలని, రోడ్డుకు ఇరువైపులా లైట్లు వేయించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మరియు మరుగుదొడ్లను శుభ్రం చేయించాలని కోరారు. కనిగిరి టౌన్ అధ్యక్షుడు వి నారాయణ రెడ్డి, బీజేపీ జిల్లా సెక్రెటరి వద్దిపాటి వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు అంబాల కిషోర్, ప్రధాన కార్యదర్శి బి నవీన్, గోమ్స్, కె కృష్ణా, ఆర్టీఐ కన్వీనర్ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు, తల్లులకు మల్టీ చైల్డ్ కేర్, ఎడ్యుకేషన్ శిక్షణ





(షణ్ముఖ వెలుగు, కొండపి, జులై 26)

మల్టీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం కొండపి అంగన్వాడి సెంటర్ నందు పిల్లల తల్లులకు, అంగన్వాడి పిల్లలకు అందిస్తున్న నాణ్యమైన విద్య పాఠాల గురించి తల్లులకు సిడిపిఓ సుశీల దేవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విక్టోరియా రాణి, పిల్లల తల్లులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఏపీ చీఫ్ వైయస్ షర్మిలరెడ్డితో ఇరిగినేని భేటీ

### కనిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 26)

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆంధ్ర రత్నభవన్ లో నిన్న ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలరెడ్డిని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తో కలిసి కనిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇరిగినేని వెంకట నరసయ్య కలిసి ఆమెతో జిల్లా పార్టీ నిర్మాణంపై అనేక విషయాలను చర్చించారు ప్రధానంగా కనిగిరి నియోజకవర్గంలో పార్టీని సమస్తాగతంగా బలోపేతం చేయడానికి ఏ విధంగా కృషి చేయాలి ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్నటువంటి రాజకీయ పరిస్థితులు, పార్టీల బలా,బలాలు తదితర అంశాలపై ఇరిగినేని షర్మిలమ్మతో భేటీ అయి పలు విషయాలను ప్రస్తావించారు. తమ కుటుంబ నేపథ్యం, రాజకీయాల్లో గతంలో పెద్దాయన ఇరిగినేని తిరుపతి నాయుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా, శాసనసభ్యుడిగా పనిచేసి కనిగిరి నియోజకవర్గంలో ఏ విధంగా ప్రజలకు సేవలు అందించేవారు, అలాగే కనిగిరి నియోజకవర్గం ఏ విధంగా అభివృద్ధి పరిచారు తదితర విషయాల పై ఇరిగినేని వెంకట నరసయ్య షర్మిలమ్మకు వివరించారు.

# గిరిజన మహిళలను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయటాన్ని నిరసిస్తూ

### ఉలవపాడు పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయింపు











(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 26)

మండలంలోని కరేడు పంచాయతీ రామకృష్ణాపురం గిరిజన కాలనీకి చెందిన ముగ్గురు గిరిజన మహిళలను శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల తర్వాత గతంలో జరిగిన తల్లి కూతురు మధ్య జరిగిన వ్యక్తిగత గొడవ, తోపులాటలో జగన్నాథం శేషమ్మ అనే మహిళ క్రింద పడి చెయ్యి విరిగిందని 307 సెక్షన్ క్రింద కేసు నమోదు చేసి సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా ఉలవపాడు ఎస్ఐ రెండు వాహనాల ద్వారా 10 మంది మగ పోలీసులతో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న ప్రజాసంఘాల నాయకులు కే అజయ్ కుమార్, జీవీబీ కుమార్ లు ఇద్దరూ ఆ కాలనీ గిరిజనులతో కలసి పోలీస్ వాహనాలను అడ్డుకున్నారు. అర్ధరాత్రి ఆడవాళ్ళని, ఏం నేరం చేశారని, వారిపై ఎందుకు అక్రమ కేసులు బనాయించి పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్నారు అని ఉలవపాడు ఎస్ఐ అంకమరావును ప్రశ్నించారు. మేం రేపు ఉదయం పోలీస్ స్టేషన్‌కు తీసుకొస్తాం. మీకు సరెండర్ చేస్తాం. అని ఎంత చెప్పినా, ఎంతసేపు వారించినా పోలీస్ అధికారులు, తమ పై ఒత్తిడి ఉంది, మారణాయుధాలతో మల్లవరపు లలిత, మాణికల శిరీష, మాణికల సుజాత అనువారలు దాడి చేశారని, అందుకే వారిపై 307 కేసును నమోదు చేసామని పేర్కొన్నారు. దీంతో పోలీసు వైఖరిపై ఆగ్రహించిన కరేడు గిరిజనులు, ఆ గ్రామ రైతులు, కూలీలతో కలసి ఈరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు, దాదాపు 5 గంటలు 500 మందితో ఉలవపాడు పోలీస్ స్టేషన్ ను ముట్టడించారు. అక్రమ అరెస్టులు ఖండిస్తూ తమ నిరసనను తెలిపారు. అక్రమ కేసులు ఎత్తివేయాలని, అమాయక గిరిజన మహిళలను తక్షణమే విడుదల చేయాలని,కరేడులో ప్రభుత్వం చేపడుతున్న బలవంతపు సేకరణను తక్షణమే ఆపాలని నిర్వహించారు. పోలీసుల వైఖరిని ఖండించారు. కరేడు గ్రామ ప్రజల పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన బైఠాయింపు కార్యక్రమానికి గ్రామ జేఏసీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, సిపిఎం, సిపిఐ, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ, వైఎస్ఆర్సిపి పార్టీల నేతలు మద్దతు పలికి మాట్లాడారు. గిరిజన మహిళలు ఏం నేరం చేశారని 307 కేసు పెట్టారని పోలీసులను ప్రశ్నించారు. ఈ కేసులో సెక్షన్లు మార్చాలని, బేయిలబుల్ సెక్షన్ లు పెట్టాలని పోలీసుల వైఖరిని ప్రశ్నించారు. ఈ కేసులో పోలీసులు వ్యవహరించిన తీరును, ప్రదర్శించిన హడావుడిని తప్పు పెట్టారు. జాతీయ రహదారి దిగ్బంధనం కేసులో 39 మంది పై నాన్ బెయిలబుల్ పెడితే, వారి ఇండ్లకు వెళ్లి నోటీసులు ఇవ్వటం చేతగాని పోలీస్ అధికారులు గిరిజన మహిళలపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. ఆందోళనతో పోలీసులు వెనుక తగ్గి ఈ కేసులో సెషన్లను మార్చారు. 307 గా ఉన్న సెక్షన్ ని 326 గా మార్చినారు. ఇది కరేడు ప్రజల విజయంగా అభివర్ణించారు. కరేడు ప్రజల పోరాటం ద్వారానే నిన్న ప్రభుత్వం అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించాలన్న గ్రామసభ వాయిదా పడిందని, నేడు గిరిజన మహిళలపై పెట్టిన అక్రమ కేసులో పోలీసులు వెనక్కి తగ్గాల్సిన పరిస్థితి వచ్చిందని, కేసులో సెక్షన్లు మార్చారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే అజయ్ కుమార్, కరేడు గ్రామ జేఏసీ నాయకులు మిరియం శ్రీనువాసలు, బత్తుల రమణారెడ్డి, అజిత్ కుమార్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దగ్గుమాటి సీతారామరెడ్డి, పీతా రామకృష్ణ, మాజీ సర్పంచ్ కృష్ణారావు, పాలేటి సిసింద్రీ, ఎండ్లూరి శివకుమార్, వైయస్సార్సీపి మండల అధ్యక్షులు ఎన్ పోతురాజు, లీగల్ అడ్వైజర్ ముప్పవరపు కిషోర్, అధికార ప్రతినిధి వెలిచెర్ల ధనకోటి, గంగిరెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శిజీవీబీ కుమార్, సిపిఐ జాతీయ నాయకులు రావుల వెంకయ్య, నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్, హనుమారెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆర్ మోహన్, కే నాంచార్లు, గిరిజన సంఘం నాయకులు కత్తి బాలకోటయ్య, రామకృష్ణాపురం గిరిజన మహిళలు కత్తి సుజాత, కత్తి శిరీష, మానికల పద్మ, రాచూరి విజయలక్ష్మి, మల్లవరపు శేషమ్మ, రాపూరి విజయ, యేసు రాణి, గిరిజన సంఘం నాయకులు పొట్లూరు రవి, వేసం విజయ్, చేవూరి రాంబాబు, జంపని మహేష్, తదితరులు నాయకత్వం వహించారు.

# రాష్ట్రంలో మారిన పరిస్థితులకు రోడ్ల నిలువెత్తు నిదర్శనం

### వినుకొండలో పలు అభివృద్ధి పనులకు మంత్రులు సవిత, గొట్టిపాటి, చీఫ్ విప్ జీవీ ప్రారంభోత్సవం -నరగాయపాలెం- వెంకుపాలెం, తిమ్మాయపాలెం- దొండపాడు రోడ్ల ప్రారంభోత్సవం








(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 26)

రాష్ట్రంలో అయిదేళ్ల వైకాపా, ఏడాది కూటమి పాలనలో మారిన పరిస్థితులకు రహదారులే నిలు వెత్తు నిదర్శనమని మంత్రి సవిత, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. రోడ్ల నుంచి సూపర్‌సిక్స్ వరకు అధికారంలోకి వస్తే ఏం చేస్తామని చెప్పామో చేసి చూపించి ప్రభుత్వం తమదని గర్వంగా చెప్పగలమన్నారు. వినుకొండ మండలంలో కొత్తగా నిర్మించిన రోడ్లను మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శనివారం ప్రారంభించారు. నరగాయపాలెం నుంచి వెంకుపాలెం వరకు రూ.4 కోట్లతో నిర్మించిన పంచాయతీరాజ్ తారు రోడ్డు, తిమ్మాయపాలెం నుంచి దొండపాడు వరకు రూ.6 కోట్లతో నిర్మించిన పంచాయతీరాజ్ తారురోడ్డు ప్రారంభించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. సెల్ఫీ ద్వారా రహదారుల అభివృద్ధిని చూపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వమని చెప్పడానికి ఈరోజు ప్రారంభించిన రోడ్లే నిదర్శనమన్నారు. ఏడాదిలోనే రూ.6.15 కోట్లతో వినుకొండ-మార్కాపురం ఆర్అండ్‌బీ రహదారిని ఏర్పాటు చేశారన్నారు. తెదేపా గత ప్రభుత్వం లో పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా నారా లోకేష్ ఉన్నప్పుడు వేసిన చంద్రన్న బాటలే ఉన్నాయని, వైసీపీ ప్రభుత్వంలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప గోతుల్లో ప్రాణాలు పోతు న్నా పట్టించుకోలేదన్నారు. పల్లె పండగలో భాగంగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రతి గ్రామంలో కూడా సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మించి అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని చెప్పారు. వైకాపా ప్రభుత్వంలో కుంభకోణాల మీద కుంభకోణాలు చేశారని, ఆ పాపాలకు ఫలితం గానే ఇప్పుడు ఒక్కొక్కరిగా జైలుకు వెళ్తున్నారని, ఇంకా పెద్ద తిమింగలాలు ఉన్నాయన్నారు. చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ 2018 ఏడాది చివరిలో మంజూరైన ఈ రహదారుల పనులను తామే ప్రారంభించామని కానీ వైసీపీ ప్రభుత్వంలో తట్ట మట్టి కూడా పోసిన పాపాన పోలేదన్నారు. మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.6.15 కోట్లతో తిమ్మాయ పాలెం-దొండపాడు రహదారిని పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇదేగాక రాష్ట్రవ్యాప్తంగా కొత్త రోడ్ల నిర్మాణానికి రూ.వెయ్యి కోట్లు మంజూరు చేసినందుకు సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే రూ.861 కోట్లతో 20 వేల కిలోమీటర్లకుపైగా రోడ్లకు మరమ్మతులు చేశామన్నారు. తొలి ఏడాదిలోనే ప్రాధాన్యత క్రమంలో నూతన రోడ్ల నిర్మాణం చేపట్టి వేగంగా పూర్తి చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు బీసీ ఉప ప్రణాళిక కింద రూ.47 వేల కోట్లు కేటాయించారని, ప్రతి రూపాయి సద్వినియోగం చేస్తూ మంత్రి సవిత అద్భుతంగా పనిచేస్తున్నారని కొనియాడారు. వినుకొండలో బాలికల బీసీ గురుకుల పాఠశాల లేదని, బీసీ గురుకుల పాఠశాలను మంజురూ చేయాలని ఈ సందర్భంగా మంత్రి సవితకు విజ్ఞప్తి చేశారు. నూజండ్ల మండలంలోని బీసీలకు ఒక మంచి భవనం నిర్మించి ఇవ్వాల్సిన అవసరం ఉందని, వినుకొండ బీసీ బాలుర రెసిడెన్షియల్‌కు కూడా నిధులు కావాల్సిన అవసరం ఉందని, బొల్లాపల్లిలో బీసీ వసతిగృహం లేకపోతే అడిగిన వెంటనే వేరే నియోజకవర్గాన్ని కాదని కూడా మనకు కేటాయించారని, అందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్‌ను జీవీ ఆంజనే యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, కనిగిరి ఎమ్మెల్యేలు అశోక్‌రెడ్డి, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు అభివృద్ధి కార్యక్రమాలు, సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొనేందుకు వినుకొండ వచ్చిన మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్, గిద్దలూరు, కనిగిరి ఎమ్మెల్యేలు అశోక్‌రెడ్డి, ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, లీలావతి దంపతులు ఘనస్వాగతం పలికారు.




# జగన్ రెడ్డి చిల్లర, శవ రాజకీయాలు మానాలి

మంత్రి సవిత
వేల కోట్లు దోచుకున్న జగన్ రెడ్డికి
జైలు బాట తప్పదు
ప్రభుత్వ చీఫ్ విప్ జీవి









(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, జులై 26)

ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమండి చూసి ఓర్వలేక జగన్ రెడ్డి అసత్య దుష్ప్రచారాలతో చేస్తున్న చిల్లర, శవ రాజకీయాలు మానుకోవాలని రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవితా హెచ్చరించారు. నూజెండ్ల మండలం ఐనవోలు గ్రామంలో శనివారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ తనకున్న సాక్షి మీడియాలో జగన్మోహన్ రెడ్డి చేయిస్తున్న అసత్య ప్రచారాలను ఆమె ఖండించారు. పిల్లలకు ప్రత్యక్ష నరకం అంటూ జగన్మోహన్ రెడ్డి దుష్ప్రచారం చేయటం దుర్మార్గమన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో వసతి గృహాల్లో పిల్లలు పడుతున్న నరకం మీకు కనిపించలేదా అని ప్రశ్నించారు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో లైట్లు, స్విచ్లు కూడా వేయించిన పాపాన పోలేదని, వసతి గృహాల్లో పిల్లలకు కావలసిన సౌకర్యాలు అందక నరకం అనుభవించారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇవ్వని డైట్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలు కూటమి ప్రభుత్వం వచ్చాక మేము ఇచ్చామని వివరించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో హాస్టల్లో మరమ్మతులు లేక విద్యార్థులు అంధకారంలో ఉన్నారని, అటువంటి హాస్టల్ లన్ని మరమ్మత్తులు చేసుకుంటూ సౌకర్యాలు అందిస్తూ వస్తున్నామని అన్నారు. జగన్ రెడ్డి చిల్లర, శవ రాజకీయాలు చేస్తే రానున్న కాలంలో 11 సీట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల వైసిపి పాలనలో బటన్ రెడ్డి ఏ విధంగా దోచుకున్నాడో ప్రజలకు తెలుసునని అన్నారు. కార్మికులు, రైతులు, పోలీసులంటే లెక్కలేదని, వైసిపి కార్యకర్తలు అయితే జగన్ రెడ్డి తొక్కించుకుంటూ వెళ్తాడని ధ్వజమెత్తారు. ఐదేళ్ల పాలనలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదని వివరించారు. ఏడాది కూటమి పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల్లో నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం నిరూపించుకుంటుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారులకు రాగానే 3000 పెన్షన్లు 4000 చేయటం, వికలాంగుల పెన్షన్లు రెట్టింపు చేయడం, అన్నదాత సుఖీభవ, దీపం పథకం-2 ద్వారా ఉచిత గ్యాస్ ఇవ్వడం, చదువుకునే ప్రతి పిల్లవాడికి తల్లికి వందనం, అన్నా క్యాంటీన్లు ఇలా అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. 860 కోట్లతో 20వేల కిలోమీటర్ల రోడ్లు, రోడ్ల మరమ్మత్తులు చేపట్టడం, ఇరిగేషన్ ప్రాజెక్టులు, పోలవరం, అమరావతి అభివృద్ధి పనులతో పాటు, రైతులకు పెద్దపీట ముందుకు సాగుతుందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో లేని మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమని, నాసిరకం మద్యం పాలసీతో వేలకోట్ల దోచుకుని 32 వేల మంది మృతికి కారణమైన జగన్ రెడ్డి జైలు బాట పట్టక తప్పదని అన్నారు. ఒక్క అవకాశం అని ప్రజలు నమ్మి 151 సీట్లు ఇస్తే రాష్ట్రాన్ని రౌడీలు గుండాల పాలనగా చేసి గంజాయి, డ్రగ్స్ ఆంధ్రగా మార్చారని దుయ్యబట్టారు. ఏడాది కూటమి ప్రభుత్వ సుపరిపాలనతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. ఇంటింటికి వెళ్లినప్పుడు ప్రజలు ఇంటి బిల్లులు ఇప్పించాలని, ఐదేళ్ల వైసీపీ పాలనలో కట్టుకున్న ఇళ్లకు బిల్లులు లేక ఇబ్బందులు పడ్డామని, జగన్ రెడ్డిని నమ్మి ఓటేస్తే నమ్మకద్రోహం చేశాడని ప్రజల నుండి ఆవేదన వినతులను వినడం జరిగిందన్నారు. నాలుగు నెలల్లో నిలిచిపోయిన ఇంటి బిల్లులు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఏడాది కూటమి పాలనలో సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధిని చూసి జగన్ రెడ్డికి, వైసిపి నేతలకు నిద్ర పట్టడం లేదన్నారు. రానున్న ఐదేళ్ల పాలనలో అభివృద్ధి సంక్షేమాన్ని చూసి జగన్ రాజకీయాలు వదిలి పారిపోవటం ఖాయమన్నారు. సాక్షి దినపత్రిక, ఛానల్ లో చేస్తున్న అసత్య దుష్ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని, లిక్కర్, మైనింగ్ సిండికేట్ లో వేలకోట్ల దోచుకున్న జగన్ రెడ్డి, అతని అనుచరులు జైలుకు పోవడం తప్పదన్నారు. ప్రజలు నమ్మి ఒక అవకాశం ఇస్తే రాష్ట్రంలో ఎస్సీలను, బీసీలు అయిన చంద్రయ్య, జల్లయ్య లాంటి ఎందరో అమాయకులను పొట్టన పెట్టుకున్నారు కాబట్టే ప్రజలు 151 సీట్లను 11 సీట్ల రబ్బా రబ్బ నరికారని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల రాచక పాలన సాగించిన జగన్ రెడ్డి పాలనను ప్రజలు చీకొట్టి సరైన బుద్ధి చెప్పారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదర్శంగా పి-4 ద్వారా వినకొండ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, తల్లిదండ్రులు లేని 100 పేద కుటుంబాలను తాను దత్తత తీసుకుంటున్నానని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి పది పేద కుటుంబాలను దత్తత తీసుకొని వారు ఆర్థిక ప్రగతి సాధించేందుకు సహకారం అందించాలని కోరారు. పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు గాలికి వదిలిన ప్రభుత్వం వైసీపీ
## రాష్ట్ర బిసి, చేనేత శాఖ మంత్రి ఎస్ సవిత







(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, జులై 26)

రైతులను గాలికి వదిలేసిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని రాష్ట్ర బీసీ, చేనేత శాఖ మంత్రి ఎస్ సవిత విమర్శించారు. నూజెండ్ల మండలం గుర్రపు నాయుడుపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా ముంద్రు సుబ్బారావు ప్రమాణ స్వీకారం మహోత్సవానికి మంత్రి సవిత, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీధర్, జిడిసిసిబి ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో రైతులకు తీరని నష్టం జరిగిందని, ఏడాది ఓటమి పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు పెద్దపీట వేస్తూ అన్ని విధాల ఆదుకుంటున్నారని అన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ వైసిపి అసత్య ప్రచారాలను ఎవరు నమ్మవద్దని, సూపర్ సిక్స్ ద్వారా కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు 20,000 ఇవ్వనున్నారని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. 2014 -19 లో రాని బిల్లులు కూడా ఇవ్వడం జరిగిందని వివరించారు. నాణ్యత ఉన్న కందులు, పొగాకు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పొలాలకు వెళ్ళు రహదారులు త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. సహకార పరపతి సంఘం ద్వారా సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మలపండి శ్రీధర్ లు మాట్లాడుతూ రైతులకు 100% రుణాలు కూటమి ప్రభుత్వంలో ఇవ్వడం జరిగిందని, రాష్ట్రం బాగుండాలంటే రైతులు బాగుండాలని కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. సహకార పరపతి సంఘం లాభాల బాటలో నడుపుతూ, రైతులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. రైతులను గాలికి వదిలేసిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని రాష్ట్ర బీసీ, చేనేత శాఖ మంత్రి ఎస్. సవిత విమర్శించారు. నూజెండ్ల

మండలం గుర్రపు నాయుడుపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా ముంద్రు సుబ్బారావు ప్రమాణ స్వీకారం మహోత్సవానికి మంత్రి సవిత, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీధర్, జిడిసిసిబి ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో రైతులకు తీరని నష్టం జరిగిందని, ఏడాది ఓటమి పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు పెద్దపీట వేస్తూ అన్ని విధాల ఆదుకుంటున్నారని అన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ వైసిపి అసత్య ప్రచారాలను ఎవరు నమ్మవద్దని, సూపర్ సిక్స్ ద్వారా కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు 20,000 ఇవ్వనున్నారని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. 2014 -19 లో రాని బిల్లులు కూడా ఇవ్వడం జరిగిందని వివరించారు. నాణ్యత ఉన్న కందులు, పొగాకు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పొలాలకు వెళ్ళు రహదారులు త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. సహకార పరపతి సంఘం ద్వారా సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మలపండి శ్రీధర్ లు మాట్లాడుతూ రైతులకు 100% రుణాలు కూటమి ప్రభుత్వంలో ఇవ్వడం జరిగిందని, రాష్ట్రం బాగుండాలంటే రైతులు బాగుండాలని కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. సహకార పరపతి సంఘం లాభాల బాటలో నడుపుతూ, రైతులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.

# కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 26)

మార్కాపురం పట్టణంలోని కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం కమలా కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎంపీ పుల్లయ్య ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ కార్గిల్ విజయ్ దినోత్సవం ప్రతిఏటా జూలై 26న దేశవ్యాప్తంగా జరుపబడుతుంది. 1999 జూలై 26న భారత సైన్యం పాకిస్తాన్ సైన్యంపై విజయం సాధించిన దానికి గుర్తుగా ఈ రోజును కార్గిల్ విజయ దివాస్ జరుపుకుంటున్నామని తెలియజేశారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద జరిగే వేడుకల్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొని అమరల వీరులకు నివాళులు అర్పిస్తారని తెలియజేశారు. అంతే కాకుండా పిల్లలు పిల్లల్లో దేశభక్తి, దేశం పట్ల, జాతీయ సమైక్యత పట్ల అవగాహన కలిగి ఉండాలని తద్వారా ఈ దేశం యొక్క అత్యున్నత పౌరులుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. అనంతరం జరిగిన కార్యక్రమాలలో విద్యార్థులు కార్గిల్ విజయ్ దివాస్ ఆకారంలో కూర్చుని, దేశభక్తిని చాటేటువంటి పిరమిడ్స్ రూపాలతో విద్యార్థులను అలరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల వారి ఆధ్వర్యంలో ప్రెగ్నెంట్ మహిళలకు పౌష్టిక ఆహారం పంపిణీ

రోటరీ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 26)

రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల వారి ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక వివేకానంద కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ నందు ప్రెగ్నెంట్ మహిళలకు రోటరీ కోశాధికారి కొత్త సుబ్బారావు సౌజన్యంతో పౌష్టిక ఆహారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ మా రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ ఆదేశాలతో ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని, కావున మీరందరూ కూడా ప్రెగ్నెంట్ సమయంలో ఎంత ఆనందంగా ఉత్సాహంగా ఉంటే, మీకు పుట్టే బిడ్డ కూడా అంతే ఆనందంగా ఉత్సాహంగా ఉంటారు అని, మీరు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని, వైద్యులు సలహాలను తూచా తప్పకుండా పాటించాలని మా రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల తరఫున మీకు మీ పుట్టబోయే బిడ్డకు శుభాశీస్సులు తెలియపరుస్తున్నాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో విచ్చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జిట్టా శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు ఉపేంద్ర గుప్త, సీనియర్ రోటరీ సభ్యులు ఇ హరిబాబు, బుర్లె రామసుబ్బారావు, జెవి కృష్ణారావు, ఎం సుధీర్ కుమార్, కొల్లా శ్రీనివాసరావు, ఎల్‌పి కుమార్, శివరామకృష్ణ, కోళ్లపూడి బాలాజీ, టి మల్లికార్జున్‌రావు, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు జీతాలు వెంటనే చెల్లించాలి

## డిఈఓ కార్యాలయం వద్ద నిరసన, ధర్నా కార్యక్రమంలో యుటిఎఫ్ నేతలు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 26)

ఉపాధ్యాయులకు జీతాలు వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై అధ్యక్షతన ప్రకాశం డిఇఓ కార్యాలయం వద్ద నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ 2025 బదిలీలు ప్రమోషన్లు పూర్తి అయి రెండు నెలలు అయినప్పటికీ ఉపాధ్యాయుల క్యాడర్ స్ట్రెంత్, పొజిషన్ ఐడీలు రాలేదు రెండు నెలల నుండి జీతం రాక ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతున్నారు. చాలామంది ఉపాధ్యాయులు ఈఎంఐ చెల్లించలేక బ్యాంకు నుండి గత రెండు నెలల నుండి వత్తిడీలు వస్తున్నాయని అన్నారు. బదిలీ కౌన్సిలింగ్ ద్వారా బదిలీ అయినప్పటికీ రీలీవర్ రాక అదే స్కూల్లో నిలిచిపోయిన ఉపాధ్యాయులను వెంటనే రిలివ్ చేయాలని జిల్లాలో ఖాళీగా ఉన్న సుమారు 600 ఎస్జీటీ పోస్టులను తాత్కాలికంగా అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లు ను నియమించి పాఠశాలలో చదువుతున్న బడుగు బలహీన వర్గాల పిల్లలకు విద్యా ప్రమాణాలు కాపాడాలని మరోవైపు ఉపాధ్యాయులు చాలా వరకు బోధ నేతర కార్యక్రమాలు విపరీతంగా పెంచి ఉపాధ్యాయులను మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఇటీవల విద్యా సంవత్సరం ప్రారంభం ఐనాటి నుండి యోగ ఆంధ్ర, ఎస్ఎల్ఎన్ లీడర్షిప్ ట్రైనింగ్, మెగా పీ టిఎం, ఫోటోలు, వీడియోలు అప్లోడ్ చేయటం, విట్నెస్ అధికారులను నియమించుట, హ్యాండ్ బుక్ ను ప్రతిరోజు రాయడం, విద్యార్థులకు ప్లానిటేషన్ మొక్కలను పెంచే బాధ్యత అప్పజెప్పి వారి ఫోటోలను అప్లోడ్ చేయుట, సర్వేపల్లి రాధాకృష్ణ కిడ్స్ విద్యార్థుల చేత బయోమెట్రిక్ ఏపించుట, పాఠశాలకు నేరుగా బియ్యం అందక ఉపాధ్యాయులు వెళ్లి క్లస్టర్ కేంద్రాలకు బియ్యం తెచ్చుకునే పరిస్థితి ఏర్పడింది ఈ విధముగా అనేక బోధనేతర పనులను చేయించుకోవడం వల్ల విద్యార్థులకు సిలబస్ పూర్తిగాకాక విద్యా ప్రమాణాలు సన్నగిల్లుతున్నాయి అదేవిధంగా టెక్నాలజీ తెలియక ఉపాధ్యాయులపై మానసిక ఒత్తిడి గురవుతున్నారు. యాపులు రద్దు చేశామని చెప్పి అన్ని యాప్ ల ను కలిపి ఒక యాప్లో పెట్టి గంటకు గూగుల్ సీటు, ఎక్సెల్ షీట్, రిపోర్ట్స్, చిక్కి రిపోర్ట్స్ ఎగ్ రిపోర్ట్స్ రైస్ రిపోర్ట్స్ నాడు నేడు స్పేస్ వన్ రిపోర్ట్స్, వివిధ దినోత్సవాలు రిపోర్టులు మోస్ట్ అర్జెంట్ అని అడుగుతూ ఉపాధ్యాయులను ఆందోళన గురి చేస్తున్నారు. జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలు చాలావరకు పేరుకొని పోయినాయి ఉపాధ్యాయులు రావలసిన సుమారు 23 వేల కోట్ల రూపాయలో 11వ పిఆర్సి బకాయిలు, సిపిఎస్ 90% బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలు, డి ఏ బకాయిలు, మెడికల్ రియంబర్స్మెంట్ బకాయిలు, ఇవన్నీ కలిపి సుమారు రూ.23 వేల కోట్ల రూపాయలు ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం బాకిగా ఉన్నది 12వ పిఆర్సి కమిషన్ వేసి, ఐఆర్ ప్రకటించి తక్షణమే ప్రభుత్వం రూట్ మ్యాప్ ప్రకటించాలన్నారు. అనంతరం డిఈఓ కార్యాలయలో అసిస్టెంట్ డైరక్టర్ బి శ్రీనివాసులురెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ రవి జిల్లా సహాధ్యక్షురాలు జి ఉమామహేశ్వరి, జిల్లా కోశాధికారి ఎన్ చిన్న స్వామి, జిల్లా కార్యదర్శులు సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి, కే వెంకయ్య, జిల్లా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జీవీ శేషయ్య, ప్రధాన కార్యదర్శి రాంబాబు, ఒంగోలు టౌన్ అధ్యక్షురాలు డి జోష్ణ దేవి, కుటుంబ సంక్షేమ పథకం కన్వీనర్ శుద్ధపల్లి ప్రసాద్, బి ఆంజనేయులు, మాల కొండయ్య, నేతి శ్రీనివాసులు, దార్ల శ్రీనివాసులు, మద్దిపాడు ఎస్ వెంకటేశ్వర్లు, కే లక్ష్మీనారాయణ, ఆర్ నారాయణ, ప్రభాకర్, వల్లభుని ఆనంద్ కుమార్, శేషగిరిరావు, జయరాజ్, పీర్ అహ్మద్, పాలవల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# నూతన అధ్యక్షులు, సభ్యులకు శుభాకాంక్షలు

## రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల

(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, జులై 26)

మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నూతన అధ్యక్షులు, కార్యదర్శులుగా ఎన్నిక కాబడిన సభ్యులందరికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం శనివారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ సారాధ్యంలో 2029 సార్వత్రిక ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గంలో దద్దాల నారాయణ యాదవ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరం కలిసికట్టుగా పనిచేయాలని ఆయన కోరారు. అదే విధంగా పార్టీ అధిష్టానం పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాలను కనిగిరి నియోజకవర్గంలో విజయవంతంగా చేయాలని కోరారు. అలానే కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో అందరం కలిసికట్టుగా పనిచేసి కనిగిరి నియోజకవర్గంలో దద్దాల నారాయణ యాదవ్ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడ్డ ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.

# పాఠశాలల ఆకస్మిక తనిఖీ







(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 26)

స్థానిక పార్కువీధి ఆదర్శ ప్రాథమిక పాఠశాల,చౌక్ సెంటర్ ఉర్దూ పాఠశాల,కృష్ణవేణి ప్రాథమికోన్నత పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాలను ఎంఈఓ అబ్దుల్ సత్తార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పార్కువీధి ఆదర్శ పాఠశాలలో ప్రార్థన నిర్వహణ, విద్యార్థుల సంఖ్య,హాజరు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు,వర్క్ బుక్, నోట్ బుక్స్, ఉపాధ్యాయుల దైనందినిలు, పాఠ్య ప్రణాళికలు, నో బ్యాగ్ డే కార్యకలాపాలను, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాల తయారీ విధానం, పాఠశాల పారిశుధ్య నిర్వహణ,వసతులు, సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కువీధి పాఠశాల ఉపాధ్యాయుల బోధనా శైలిని ఎంఈవో ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు చేరువగా,వృత్తాకార విధానంలో బోదనోపకరణాలను వినియోగించి శాస్త్రీయ అవగాహన పెంచుతున్న ఉపాధ్యాయుల పనితీరును ప్రశంసించారు. ఆట పాటలతో ఆకట్టుకునేలా ఏర్పాటు చేసిన బోధనాభ్యసన పరంపరను మెచ్చుకుంటూ విద్యార్థులతో మమేకమయ్యారు. విద్యార్థులలో తార్కిక నైపుణ్యాలను రాబట్టేందుకు సామాజిక అంశాలను ప్రస్తావిస్తూ,సాధారణ జ్ఞానాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా, పాఠశాలల్లోని పలు రికార్డులను, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర బయోమెట్రిక్ అథెంటికేషన్ ప్రక్రియను, దీర్ఘకాలిక గైర్హాజరు అయిన విద్యార్థుల వివరాలు, జవహర్ నవోదయ దరఖాస్తులను, విద్యా హక్కు చట్టంలోని 12(1) విద్యార్థుల వివరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు డివి అరుణ, ఉపాధ్యాయులు రేష్మాభాను, వి మార్క్, ఖాశీం భాషా, శేఖర్, హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.


# బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తేవాలి


## అందుకు ప్రతి ఒక్కరూ ఆర్థిక చేయూత అందించాలి











(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 26)

పి4 కింద గుర్తించిన బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తెచ్చేలా ఆర్థిక చేయూతను అందించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి4, సూర్య ఘర్, చేనేతల అభివృద్ధి అంశాలపై చీరాల నియోజకవర్గం స్థాయి సమావేశం మున్సిపల్ కార్యాలయంలో శనివారం జరిగింది. “ఒక జిల్లా ఒక ఉత్పత్తి” కింద కుప్పడం పట్టు చీరలకు జాతీయస్థాయి అవార్డు లభించడంతో జిల్లా కలెక్టర్ వెంకట మురళి, చీరాల ఎమ్మెల్యే ఎం మాలకొండయ్య కలిసి స్థానిక చేనేత కళాకారులను ఘనంగా సత్కరించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ ను చీరాల శాసనసభ్యులు, చేనేత కార్మికులు కలిసి ఘనంగా సన్మానించారు. చేనేత కళాకారుల నైపుణ్యంతోనే కుప్పడం చీరలకు జాతీయస్థాయి అవార్డు లభించిందని, అందుకే ఈ అవార్డును చేనేత కళాకారులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. ముందుగా మెప్మా పరిధిలోని 30 డ్వాక్రా సంఘాలకు రూ. 6 కోట్లు రుణాలు, వెలుగులోని 40 డ్వాక్రా సంఘాలకు రూ.ఏడు కోట్లు రుణాలను చెక్కుల రూపంలో కలెక్టర్ పంపిణీ చేశారు. పేదరికంలో జన్మించిన అంబేద్కర్ కు సహాయం అందించడంతోనే ఉన్నత విద్యనభ్యసించాడని, మహనీయుడిగా ఎదిగి, దేశానికి రాజ్యాంగాన్ని రచించారని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. అలాంటి అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకుని మార్గదర్శిలు సహాయం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ జీవితంలో తోడు ఉండాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ, పేదరిక నిర్మూలనలో మార్గదర్శకుల పాత్ర ఎంతో కీలకమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి4 విధానంతో నిరుపేదలకు ఏ విధంచేతనైనా సహాయ సహకారాలు అందించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్ఫూర్తితో చెరుకుపల్లిలోని అత్యంత నిరుపేదలైన 10 యానాది కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు వివరించారు. చీరాల నియోజకవర్గంలో 8,405 బంగారు కుటుంబాలు ఉండగా, 4,400 కుటుంబాలకు 402మార్గదర్శిలను అనుసంధానించామన్నారు. మిగిలిన నాలుగువేల కుటుంబాలకు మార్గదర్శిలను గుర్తించాలన్నారు. ప్రభుత్వం గుర్తింపు, గౌరవం వారికి కల్పిస్తుందన్నారు. బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శకులు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఉదార స్వభావంతో సహాయం చేయండి, జీవనోపాధి వృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. చేనేతల ఆర్థిక అభివృద్ధికి విరివిగా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. మానవతా దృక్పథంతో చేనేతలందరికీ ముద్ర రుణాలు మంజూరు చేయాలన్నారు. తద్వారా చేనేతల జీవనోపాధి పెరుగుతుందన్నారు. చేనేతలను బ్యాంకులో చుట్టూ తిప్పించుకోరాదన్నారు. పర్యావరణానికి ఎలాంటి నష్టం లేని సౌర విద్యుత్ కొరకు రుణాలు ఇవ్వాలన్నారు. 1,695 దరఖాస్తులు రాగా, 327 యూనిట్లు మంజూరు చేయడం ఏమిటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకానికి ప్రోత్సాహం అందించాలన్నారు. కుప్పడం పట్టు చీరలకు జాతీయ గుర్తింపు, అవార్డు లభించడంతో చేనేత రంగం మరింత అభివృద్ధి కానుందని కలెక్టర్ చెప్పారు. ప్రాచీన కాలం నుండి చీరాలలో నేత వస్త్రాల తయారీ ఉందన్నారు. ఒక జిల్లా ఒక ఉత్పత్తి కింద జాతీయ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కుప్పడం పట్టు చీరలకు ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. ఈ గుర్తింపును చేనేతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుప్పడం చీరాల ప్రత్యేకతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు బాపట్ల, చీరాల, ఓడరేవు, సూర్యలంక బీచ్ ల వద్ద ఓడీఓపి స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ చెప్పారు. స్కానర్ ఏర్పాటు ద్వారా చీరాల కుప్పడం చీరల చరిత్ర తెలుసుకునేలా ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తామన్నారు. పర్యాటకులను మరింత ఆకర్షించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈక్రమంలో చీరాల మండలం దేవంగిపురిలో 26 ఎకరాల విస్తీర్ణంలోని హ్యాండ్లూమ్ పార్క్ ను హ్యాండ్లూమ్ ఎం ఎస్ ఎం ఏ గా ప్రభుత్వం అభివృద్ధి చేయడానికి అంగీకరించిందని కలెక్టర్ తెలిపారు. చేనేత రంగానికి ప్రోత్సాహాన్ని ఇవ్వడం ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అన్నారు. చేనేత కార్మికుల ఆర్థిక అభివృద్ధికి రుణాలతో ఆదుకోవాలని చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య తెలిపారు. కుప్పడం చీరలకు జాతీయ అవార్డు రావడం జిల్లా ప్రజలకు గర్వకారణం అన్నారు. అలాంటి చేనేతల వృత్తికి అవసరమైన రుణాలు విరివిగా అందించాలన్నారు. ఆంక్షలతో రుణాలు ఇవ్వకుండా నేతన్నలను ఇబ్బందులు పెట్టవద్దన్నారు. చేనేత సొసైటీలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా మరింత మంది చేనేతలకు మేలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. సూర్య ఘర్ పథకం కింద ఆగస్టు 15వ తేదీలోగా వెయ్యి గృహాలకు సౌర విద్యుత్ అందించాలన్నారు. పి4 విధానంలో కొన్ని కుటుంబాలను దత్తత తీసుకున్నానని చెప్పారు. అత్యంత నిరుపేదల ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శిలు ముందుకు రావాలన్నారు. ఉదార స్వభావంతో వారిని ఆదుకోటానికి, మార్గదర్శిల ఎంపిక వేగంగా పూర్తి చేయాలన్నారు. మీ వంతు సాయం అధికారులు అందించాలన్నారు. ఈ సమావేశంలో చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, చేరాల మున్సిపల్ చైర్మన్ ఎం సాంబశివరావు, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, సిపిఓ షాలెంరాజు, చేనేత జౌళి శాఖ ఏడి రఘునంద, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# భారీ చోరీ కేసును చాకచక్యంగా ఛేదించిన కర్లపాలెం ఎస్ఐ రవీంద్ర



**రూ.16 లక్షల విలువ గల బంగారు, వెండి, నగదు చోరీలో**
**రూ.10 లక్షలు విలువగల సొత్తు స్వాధీనం**
**పరారీలో ప్రధాన నిందితుడు పులి సురేష్**
**ఇంకా ఆరు లక్షల సొత్తు పెండింగ్**
**జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేక అభినందన**

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 26)**

బాపట్ల జిల్లా కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు జరగనంత భారీ దొంగతనం కేసును కర్లపాలెం ఎస్ఐ రవీంద్ర ఎంతో చాకచక్యంగా ఛేదించారు. శనివారం కర్లపాలెం పోలీస్ స్టేషన్లో డిఎస్పి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరిగి స్వాధీనం చేసుకున్న సొత్తును ఆయన ప్రదర్శించారు. ఈ చోరీలో మొత్తం నలుగురు పాల్గొనగా వారిలో ముగ్గురుని అదుపులోకి తీసుకున్నారు ఇంకా ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడు. ముగ్గురు నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. డిఎస్పి రామాంజనేయులు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన కర్లపాలెం మండలం దమ్మనవారిపాలెం కు చెందిన ఆర్.ఎం.పి పిట్ల పెద వెంకటరెడ్డికి చెందిన ఇంట్లో భారీ చోరీ జరిగింది. ఆ సమయంలో పెద్ద వెంకటరెడ్డి తన కుటుంబంతో సహా పాండిచ్చేరిలో నివసిస్తున్న తన కుమార్తె వద్దకు వెళ్లారు. ఈ నెల 21వ తేదీన ఇంటి వెనక డోర్ పగలగొట్టి ఉండటాన్ని ఆయన సోదరుడు గమనించి విషయాన్ని పాండిచ్చేరిలో ఉన్న పెద్ద వెంకటరెడ్డికి తెలియజేయగా పెద్ద వెంకటరెడ్డి దమ్మనవారిపాలెం వచ్చి తన ఇంట్లో చోరీ జరిగింది అని ఇంట్లో ఉన్న బంగారము వెండి నగదు చోరీకి గురయ్యాయని గుర్తించి 22వ తేదీన కర్లపాలెం ఎస్సై రవీంద్ర కు ఫిర్యాదు చేశారు. అనంతరం రంగంలోకి దిగిన ఎస్సై రవీంద్ర, రూరల్ సీఐ హరికృష్ణ, డీఎస్పీ రామాంజనేయులు ఎస్పీ తుషార్ డూడి సూచనలు సలహాలతో క్లూస్ టీం ని రప్పించి ఆధారాలు చాలా జాగ్రత్తగా సేకరించారు. ఈ దొంగతనం పక్క ప్రొఫెషనల్స్ చేసిన దొంగతనంగా ఆయన గుర్తించారు. వారు గుర్తించిన ఆధారాలను బట్టి ఈ పని కచ్చితంగా పాత నేరస్తులు చేసి ఉంటారని ఎస్సై రవీంద్ర నిర్ధారణకు వచ్చారు. స్వతహాగా చోరీ కేసులను చాకచక్యంగా ఛేదించే ఎస్ఐ రవీంద్ర మొట్టమొదటిగా సేకరించిన సాంకేతిక ఆధారాలను బట్టి ఇది కచ్చితంగా పాత నేరస్తుల పనేని ఆయన గ్రహించారు. వెంటనే ఆయన వివిధ కోణాల్లో క్షుణ్ణంగా దర్యాప్తు చేసి ఈ చోరీలో మొత్తం నలుగురు పాల్గొన్నట్లు ఆయన నిర్ధారించారు. వీరంతా గతంలో రాజమండ్రి సెంట్రల్ జైల్లో పాత నేరస్తులుగా శిక్ష అనుభవించి ప్రస్తుతం బెయిల్ పై బయట ఉన్నారని ఆయన వివరించారు. పోలీస్ పరిజ్ఞానంతో ఉన్నతాధికారుల సూచనలతో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ముగ్గురిని బాపట్ల మార్కెట్ యార్డ్ వద్ద శనివారం అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. డిఎస్పి రామాంజనేయులు తెలిపిన వివరాలు ప్రకారం ఈ చోరీలో ముద్దాయిలు అయ్యిన తెనాలి నందివెలుగు కు చెందిన పులి సురేష్, రాజమండ్రి కి చెందిన జన దివ్యశేఖర్, బాపట్ల మండలం మరుప్రోలు వారి పాలెం కు చెందిన మరుప్రోలు నాగేందర్ రెడ్డి, రాజమండ్రి కి చెందిన లంక హర్షవర్ధన్ గా గుర్తించారు. వీరిలో తెనాలి నందివెలుగుకి చెందిన పులి సురేష్ ఇంకా పరారీలో ఉన్నాడు. మిగిలిన ముగ్గురు నిందితుల దగ్గర నుంచి 10 లక్షల విలువ గలిగిన బంగారు, వెండి, నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇంకా మరో ఆరు లక్షల విలువ గలిగిన సొత్తు స్వాధీనం చేసుకోవాల్సి ఉంది. ఈ కేసును నాలుగు రోజుల్లోనే అత్యంత చాకచక్యంగా వేగంగా ఛేదించిన కర్లపాలెం ఎస్సై రవీంద్రను సీఐ హరికృష్ణ డిఎస్పి రామాంజనేయులు ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించారూ. అనంతరం ముగ్గురు ముద్దాయిలను కోర్టులో హాజరుపరచగా కోర్టు రిమాండ్ విధించినట్లు ఆయన వివరించారు. కర్లపాలెం పోలీస్ స్టేషన్ ఏర్పడిన ఇన్ని సంవత్సరాల్లో ఇంత భారీ స్థాయిలో చోరీ జరగటం ఇదే ప్రథమం. కర్లపాలెం ఎస్ఐగా రవీంద్ర బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇప్పటివరకు రెండు భారీ చోరీ కేసులను ఆయన చేయించారు. గతంలో చింతాయపాలెంకి చెందిన పశువుల దొంగతనం, ఇప్పుడు కర్లపాలెం మండల చరిత్రలోనే అత్యంత భారీ చోరీ కేసును ఆయన నాలుగు రోజుల్లోనే ఛేదించారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన ప్రముఖులు, మండల ప్రజలు ఎస్ఐ రవీంద్రను ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

# ఆగస్టు 20 నుండి 25 వరకు ఒంగోలులో ప్రజా కళా ఉత్సవాలు

**1000 మంది కళాకారులతో, వంద గొంతుకులతో,**
**వంద కళారూపాలతో మార్మోగనున్న ఒంగోలు**
**ప్రజా కళా ఉత్సవాలకు హాజరుకానున్న సినీ, నాటక, సాహితీ ప్రముఖులు**
**విజయవంతం చేయాలంటూ ఏపీ ప్రజానాట్యమండలి పిలుపు**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 26)**

ఆగస్టు మాసంలో ఒంగోలులో జరగనున్న సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఆగస్టు 20 నుండి 25 వరకు ప్రజా కళా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు ( అన్న), రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్ర నాయక్, చిన్నం పెంచలయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆర్ రామకృష్ణ పేర్కొన్నారు. ఈ ప్రజా కళా ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించడం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వెయ్యి మంది కళాకారులు, 100 గొంతుకలు నినాదంతో ఈ ప్రజా కళా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రజా కళా ఉత్సవాలకు శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం నుండి తిరుపతి, కర్నూలు తో పాటుగా రాష్ట్రంలోని 23 జిల్లాల నుండి దాదాపు 1000 మంది కళాకారులు ఈ ఉత్సవాలలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. ప్రజా కళా ఉత్సవాల సందర్భంగా చెక్కభజనలు, తప్పెడు గుండ్లు, గిరిజన నృత్యాలు, ధింసా, గురవయ్యలు, 100 మంది కోలాట కళాకారులు, విచిత్ర వేషాలతో కళాకారులు తమ సందేశాత్మక, అభ్యుదయ ప్రదర్శన ద్వారా ప్రజలకు చైతన్య పరచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు సినీ, నాటక రంగ ప్రముఖులు, సాహితీవేత్తలు, కళాకారులు గోరేటి వెంకన్న, వందేమాతరం శ్రీనివాస్, జై రాజ్, మాదాల రవి, తమ్మారెడ్డి భరద్వాజ, బాబ్జి, అజయ్ ఘోష్ వంటి ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ ప్రజా కళా ఉత్సవాలకు ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్ పిచ్చియ్య, ఏ రామారావు, ఎస్ కే నజీర్, వి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు అవసరమైన మౌలికలవసతలు

**మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలి**



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 26)**

హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి చెప్పారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాతో కలిసి శనివారం రాత్రి మార్కాపురం పట్టణ శివారులోని రాయవరం అంబేద్కర్ గురుకుల పాఠశాల(బాలికలు)ను సందర్శించారు. డార్మెటరీ రూములు, టాయిలెట్లు, వంటగదిని వారు తనిఖీ చేశారు. భోజనం రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో ప్రత్యేకంగా మంత్రి, కలెక్టర్ మాట్లాడారు. నీటి సమస్య ఉందని, శానిటేషన్ సరిగా నిర్వహించడం లేదని విద్యార్థులు ఈ సందర్భంగా వారి దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి చెప్పారు. తక్షణమే ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి వెంట సబ్ కలెక్టర్ సహాదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, ప్రధానోపాధ్యాయురాలు ఆశాలత, తహసిల్దార్ చిరంజీవి, ఇతర అధికారులు ఉన్నారు.









# ఎస్టీ మహిళలను అక్రమంగా అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గం



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 26)**

కరేడు పంచాయతీలోని రామకృష్ణాపురం కి చెందిన ముగ్గురు ఎస్టి మహిళలను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం చాలా దుర్మార్గమని మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో అన్నారు. ఎస్టి మహిళలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించు కోవాలి అన్నారు. పరిశ్రమలకు కూటమి ప్రభుత్వానికి భూములు అవసరమైతే రైతులను ఒప్పించి వాళ్ళు ఇస్తే తీసుకోవాలి కానీ ఇలా అరెస్టులు చేసి భయపెట్టి అర్ధరాత్రి పోలీసులను పంపించి చేయించడం తగదు. కరేడు రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం కక్ష పూరిత చర్యలు తారాస్థాయికి చేరుతున్నాయి. కూటమి ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి భూములు కాజేయాలని చూస్తుంది. అరెస్టు చేసిన మహిళలను వెంటనే విడుదల చేయాలని వాళ్ల మీద కేసులు ఏం లేకుండా చేయాలని ఈ అరెస్టును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు అండగా నిలిచిన విన్నకోట సురేష్





**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 26)**

బాపట్ల నియోజకవర్గం గణపవరం పంచాయతీ పరిధిలోని ఉర్లమ్మ ఎస్టీ కాలనీలో ఇటీవల అగ్నిప్రమాదానికి గురై పూరి గుడిసెను కోల్పోయిన నిరుపేద గిరిజన దంపతులు నక్కా కోటయ్య, ఉర్లమ్మలకు, జనసేన పార్టీ అండగా నిలిచింది. జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గం నాయకులు విన్నకోట సురేష్ శుక్రవారం సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించి, పార్టీ తరపున ఆర్థిక, వస్తు రూపంలో సహాయం అందజేశారు. ప్రమాదవశాత్తు దగ్ధమైన గృహాన్ని పరిశీలించిన విన్నకోట సురేష్, బాధితులకు రూ. 16,000 నగదుతో పాటు, మినీ గ్యాస్ సిలిండర్‌తో కూడిన స్టవ్, వంటపాత్రలు, బియ్యం, నిత్యవసర సరుకులు, దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన నక్కా కోటయ్య, ఉర్లమ్మ, దంపతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, అలాగే స్వచ్ఛంద సంస్థలు కూడా వారికి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కర్లపాలెం మండలం అధ్యక్షుడు, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, ఉపాధ్యక్షుడు చిలకల సురేంద్ర, జనసేన నాయకులు తిరుమలశెట్టి దయాసాగర్, కారుమూరి ఆంజనేష్, గరిగంటి శ్రీనివాస్ రావు, రాంబాబు, సురినేని రాజేష్, గురాల రామారావు, తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షురాలు ఇనగంటి సునీత, జనసేన, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో కార్గిల్ యుద్ధ విజయ దినోత్సవ కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 26)**

మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.ఎస్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, శనివారం కార్గిల్ యుద్ధ విజయ దినోత్సవం, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. ఎల్ సుధారాణి అధ్యక్షతనలో చరిత్ర లెక్చరర్ ఆధ్వర్యంలో సి.హెచ్. వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయ స్వాతంత్ర్య అనంతరం దేశ విభజన జరిగిన తర్వాత, 1999వ సంవత్సరములో కార్గిల్ యుద్ధము భారత్, పాకిస్తాన్ కు మధ్య జరిగినదని, కాశ్మీర్ ను కాపాడటానికి ఈ యుద్ధం చేయవలసి వచ్చిందని, భారత సైనికుల త్యాగాలను, దేశం గుర్తించుకుంటుందని చెప్పినారు. చరిత్ర ఉపన్యాసకులు మాట్లాడుతూ మనోజ్ కుమార్ పాండే కార్గిల్ యుద్ధంలో చేసిన సహసములు,యుద్ధ నైపుణ్యము, మరణించిన తర్వాత పరమవీరచక్ర అవార్డును బహుకరించినారని,యుద్ధ వీరులను కొనియాడెను. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కార్గిల్ యుద్ధ విజయం గురించి ఉపన్యసించెను.